ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 16, సెప్టెంబర్ 2026 16 పేజీలు

## కొలువుదీరిన.. గణనాథులు



సీఎస్‌లో...







# ఇంతకీ మెయిన్ కెనాల్.. క్షేమమేనా!?

అశ్వారావుపేట/జూలూరుపాడు/ప్రభాతవార్త : సీతారామాలిఫ్ట్ మెయిన్ కెనాల్‌నుంచి విడివడి., వైరా రిజర్వాయర్‌కి చేరుకోవాల్సిన రాజీవ్‌లింక్ కెనాల్ కాంక్రీట్ లెయింగ్ సర్వనాశనమవడం., నాడు బిఆర్ఎస్., నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రచారం చేసుకుని గరిష్ఠంగా రూ.24వేల కోట్ల ప్రస్తుత గరిష్ఠ కేటాయింపులు చేసినా.,కనీసం కేంద్ర జలవనరుల సంఘానికి చీమైనా కుట్టినట్లుగా లేకపోవడం.,లాటి బాధ్యతారాహిత్య నేపధ్యాన్ని చూసిన రైతులోకం ముక్కున వేలేసుకుని నొసలు చిట్లిస్తున్నది. ఇంత ఘోరం జరిగినా ప్రభుత్వ స్థాయిలో చేపట్టే చర్యలేమిటో కూడా బయటిప్రపంచానికి తెలియనీయకుండా., ఇంజనీర్లు "కళ్ళు..చెవులు..ముక్కు" అన్నీ మూసుకుని మమ్మల్ని చేసేదేంటిలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సమాజంవైపు నుంచే వ్యక్తమవుతున్నాయి. ఈ రాజీవ్ లింక్ కెనాల్‌ని నిర్మించిన అతి కొద్ది రోజుల్లోనే దీని నాణ్యతా భాగోతాలు వీధినపడ్డాయి.



### రాజీవ్ లింక్ విధ్వంసంతో పెరుగుతున్న అనుమానాలు

నీళ్ళొదలగానే కాలువల అంచుల కాంక్రీట్ తాపడాలు నిర్దాక్షిణ్యంగా కొట్టుకుపోయి మన ఇరిగేషన్ ఇంజనీర్ల ప్రతిభాపాతవాలు ప్రపంచానికి తెలిశాయి. సరే.,దీన్ని కాసేపలా ఉంచితే.,కట్టి ఆరుమాసాలు గడవకముందే రాజీవ్ లింక్ కెనాల్ ఇలా ధ్వంసమైన నేపధ్యంలో ఇప్పటికే., నిర్మాణాలు పూర్తిచేసుకున్న "మెయిన్ కెనాల్" పరిస్థితి ఏమిటనే సందేహాలు కుప్పలు తెప్పలుగా పుట్టుకొస్తున్నాయి. అశ్వాపురం, పాల్వంచ, ముల్కలపల్లి, చండ్రుగొండ, జూలూరుపాడు, మండలాల పరిధిలోని ప్రధాన కాలువల సైడ్ కాంక్రీట్ లెయింగ్స్ పరిస్థితి ఏమిటనే మీమాంశ మొదలయింది.

2వ పేజీలో...



కలెక్టర్ అంకిత్

- రెండు కిలోమీటర్లు అటవీ ప్రాంతంలో నడిచి అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్
- భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి
- యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి
- విధుల్లో నిర్లక్ష్యంపై ఆర్ఐ, ఎంపీడీవోపై చర్యలకు ఆదేశాలు

## ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా.. అధికారులు పనిచేయాలి



2వ పేజీలో...

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 15)
దుమ్ముగూడెం మండలం మల్కానపల్లి చిన్నబండిరేవు గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు ప్రజలకు ప్రభుత్వ పథకాలు సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు పరస్పర సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



సీఎస్‌లో...

## గంజాయి సరఫరా, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు నివారణపై ప్రత్యేక దృష్టి పట్టాలి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

గంజాయి వినియోగించే అవకాశం ఉన్న నిర్మానుష ప్రాంతాలు, శివారు ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాలు,



2వ పేజీలో...

## సత్తుపల్లి జెవిఆర్ ఓసిని సందర్శించిన సింగరేణి డైరెక్టర్

సత్తుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త
సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోనికి జేవిఆర్ ఓపెన్ కాస్ట్ గనిని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు మంగళవారం సందర్శించారు. బొగ్గుఉత్పత్తి అయితున్న, ఓబి వెలికి చేస్తున్న ప్రదేశాన్ని డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి తో కలిసి పరిశీలించారు. అనంతరం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ క్యాంప్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్

# ఇంతకీ మెయిన్ కెనాల్ క్షేమమేనా!?

మొదటి పేజీ తరువాయి..

పాల్వంచ, ముల్కలపల్లి, చండ్రుగొండ మండలాల పరిధిలో చాలా భాగం అటవీ ప్రాంతాలగుండా ఈ కాలువలు ప్రయాణించాయి. అందువల్ల సాధారణ ప్రజానీకానికి ప్రస్తుత నాణ్యతా స్థితిగతులు అంత తేలిగ్గా తెలిసే అవకాశం ఉండదు. ఎందుకంటే పనిగట్టుకుని ఎవరూ అటుగా వెళ్ళరు. వెళితే గిళితే., సంబంధిత ఇంజనీర్లే వెళ్ళి పరిశీలించాలి. ఎందుకంటే అది వారి బాధ్యత కాబట్టి. ఒకవేళ ఏదైనా లోపాలున్నా వారంతట వారుగా ఎందుకు చెబుతారు.., చెప్పరు. అందువల్ల లోపల ఏం జరుగుతున్నదో తెలిసే పరిస్థితి ఉండదు. ఏన్కూరు, వైరా, ఖమ్మం, పాలేరు, మండలాల పరిధిలో ఇప్పటికే గుట్టురట్టయింది. సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, మండలాల నిర్మాణాలు ప్రగతిలో ఉన్నాయి. దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో తవ్వకాలు మొదలెట్టిన పిల్లకాలువలకు (గండుగులపల్లి పంప్‌హౌజ్ నుంచి తిరుమలకుంట వినాయక పురం వైపు వెళ్ళేది) అసలు జాతీయ ఎన్విరాన్ మెంట్ క్లియరెన్స్ ఉందా లేదా అనేది కూడా తెలియదు. ఈ ప్రత్యేక అంశంమీద ప్రభాతవార్త త్వరలో సమగ్ర కథనాలను అందించనున్నది.

**కాలువలు నాశనమైతే ఇజనీర్లకు కఠిన శిక్షలు**

సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అనేది చాలా పెద్దది. జాతీయ స్థాయిలో అనేక కీలక విభాగాల అనుమతులతో కూడుకున్న వ్యవహారం. అందువల్ల తెలంగాణా ఇంజనీరింగ్ పెద్దలకు ఈ కాలువల నిర్మాణాలపై అనేక బరువు బాధ్యతలు అధికారికంగానే మోపబడ్డాయి. వారికంటూ ప్రత్యేక ప్రవర్తనా నియమావళి కూడా ఉన్నది. అదేమంటే., కెనాల్ ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్(ఓఅండ్ఎం) గైడ్‌లైన్స్ ప్రకారం క్వాలిటీ కంట్రోల్ వారు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఉండాలి. అందుకోసం క్రమం తప్పకుండా కాలువల అంగుళం అంగుళాన్నీ పర్యవేక్షించాలి. సాక్షాత్తూ రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్ హైద్రాబాద్ నుంచి ప్రతీ వారం ఈ సీతారామా ఎత్తిపోతల కాలువల స్థితిగతులను వాటి నాణ్యతను ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇఇలు, ఎస్ఈలు, సిఈలను నేరుగా కాలువల పనితీరుకు బాధ్యుల్ని చేశామంటున్నారు. ఇంజనీరింగ్ ఇన్‌ఛీఫ్ నేతృత్వంలో ట్రాక్ స్ట్రక్చరల్ క్వాలిటీని వేయికళ్ళతో కళ్ళల్లో వత్తులు వేసుకుని మరీ గమనించాల్సి ఉన్నది. లార్జ్‌స్కేల్ కాంక్రీట్ కెనాల్ బెడ్స్, సైడ్ లెయింగ్ లపై క్వాలిటీ ఎష్యూరెన్స్ స్టాండర్డ్స్ అధ్యయనానికి నిరంతర క్షేత్ర పర్యవేక్షణ పరీక్షలను ఈ ఉన్నతస్థాయి నిపుణుల విభాగం చేపడుతూ ఉండాలి. కాంక్రీట్ లెయింగ్స్ రక్షణకోసం ఆయా ప్రదేశాల్లో మట్టి పటిష్ఠతనూ గమనించాలి. నిర్మాణ సమయంలో కాంక్రీట్ సిమెంట్ మిక్సింగ్ నిష్పత్తిని దగ్గరుండి మరీ ఈ ఇంజనీర్లు చూసుకోవాలి. ఏమాత్రం కాంట్రాక్టర్లమీద వదిలేయకూడదన్నమాట. తెలంగాణా ఇరిగేషన్ ఇంజనీర్లమీద., అందునా సీతారామాలిఫ్ట్ ఎత్తిపోతల నిర్మాణంలో పాలుపంచుకున్న వీరందరిమీదా ఇంత గురుతర బాధ్యత ఉన్నది. ఒకవేళ ఎక్కడైనా ఏదైనా నాణ్యతా లోపాలు బయటపడి మొత్తం బృహత్తర ప్రాజెక్టే సర్వనాశనమయ్యే పరిస్థితి ఎదురైతే అందుకు సంబంధిత ఇంజనీర్లమీద చాలా కఠినతర క్రమశిక్షణా చర్యలుంటాయని కూడా ఆ ప్రవర్తనా నియమావళిలో నిర్దేశించారు. కాంట్రాక్టర్ల బిల్లులు నిలిపివేయడం, వారి కాంట్రాక్ట్‌ని రద్దు చేయడం, ఇంజనీర్లపై సస్పెన్షన్లు, రికవరీలు, ఇలా చాలా ఉన్నాయి. కాబట్టి ఈ సీతారామాఎత్తిపోతల కాలువల నిర్మాణాన్ని మన ఇంజనీర్లు చాలా భక్తిశ్రద్ధలతోనే దగ్గరుండి మరీ కట్టించి ఉంటారు. ఎక్కడాకూడా "మెయిన్ కెనాల్స్‌లో" చిన్నపాటి పగుళ్ళుకూడా వచ్చి ఉండకపోవచ్చేమో. కాలువలమీద అంతా తిరిగి చూస్తే తప్ప ఇప్పటికిప్పుడు అంతా భేష్ అనే నిర్ణయానికి రాలేమేమో కదా.

**మెయిన్ కెనాల్ నాణ్యతకు ఢోకాలేదు : ఛీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి**

ఈ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ప్రభాతవార్త., ఛీఫ్‌ఇంజనీర్ శ్రీనివాసరెడ్డితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడినప్పుడు ఆయన చాలా విషయాలు చెప్పారు. మెయిన్ కెనాల్ నిర్మాణదశలో తమ ఇంజనీర్లు చాలా కమిట్‌మెంట్‌తో పనిచేశారని, అందువల్ల నాణ్యతకు ఎలాంటి ఢోకా లేదన్నారు. తాము ఎప్పటికప్పుడు ప్రతీ అంగుళాన్నీ పర్యవేక్షిస్తున్నామని., ఎక్కడైనా ఏదైనా లోపాలున్నట్లుగా గమనిస్తే ఆ కాంట్రాక్టర్ ని బ్లాక్‌లిస్ట్‌లో పెడతామన్నారు. వారికి భారీ పెనాలిటీలు విధించడం జరుగుతుందని., కాబట్టి లోపాలు జరిగే ఛాన్స్‌లేదని రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి..

మల్కానపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ అంకిత్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. సుమారు 2 కిలోమీటర్లు అటవీ ప్రాంతం గుండా నడిచి క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించారు గ్రామ సరిహద్దులు భూముల విస్తీర్ణం ఎంజాయర్ల వివరాలు పాత రెవెన్యూ రికార్డులు క్షేత్రస్థాయి కొలతలు రీ సర్వే పురో గతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయినప్పటికీ రీ సర్వే ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు పాత రికార్డులు మ్యాప్‌లు క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని సూచించారు. సర్వే పరిధిలో సుమారు 120 మంది ఎంజాయర్లు ఉన్నట్లు అధికారులు వివరించగా వారి సంఖ్య భూ వివరాలు పట్టాదారు పాసుపుస్తకాల పరిస్థితి రీ సర్వే పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఆర్ఐను ప్రశ్నించారు అయితే ఆర్ఐ సరైన వివరాలను ప్రాథమిక సమాచారాన్ని స్పష్టంగా అందించలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు భూ రికార్డులు సర్వే వివరాలపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని విధుల్లో నిరక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు సంబంధిత ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అటవీ ప్రాంతాలకు సంబంధించిన పాత సర్వే రికార్డులు, సరిహద్దుల వివరాలను అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రీ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.

దుమ్ముగూడెం మండలంలో మొత్తం 8 గ్రామాల్లో భూ రీ సర్వే చేపడుతున్నట్లు తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ తెలిపారు ఇప్పటివరకు 5 గ్రామాల సరిహద్దుల నిర్ధారణ పూర్తికాగా 3 గ్రామాల్లో గ్రామసభలు పూర్తయ్యాయని లింగాపురం పరిధిలో సుమారు 250 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు వివరించారు మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.



మల్కానపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారుల వారీగా నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య వారికి నిర్వహించిన సర్వే వివరాలను ఎంపీడీవో వివేక్ రామ్ ను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో సరైన సమాచారం అందించలేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు విధుల్లో నిరక్ష్యం సరైన సమాచారం అందించకపోవడంపై ఎంపీడీవోకు చార్జ్‌మెమో జారీ చేసి 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు

చిన్నబండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు పాఠశాల భవనాలు తరగతి గదులు వసతి గృహాలు ఇతర మౌలిక వసతుల నిర్మాణ పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి భోజనం, క్రీడలు, ఇతర అవసరమైన సౌకర్యాలు సమగ్రంగా అందేలా క్యాంపస్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు సాంకేతిక నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అంకిత్ అన్నారు ప్రతి అధికారి తన పరిధిలోని పనులపై పూర్తి అవగాహన కలిగి క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ ఆర్ఐ సర్వే అధికారులు రెవెన్యూ, గృహ నిర్మాణ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# చిరుత పులి చర్మం పట్టివేత

## ఆరుగురుని అదుపులోకి తీసుకున్న అటవిశాఖ అధికారులు కేసు నమోదు

**చర్ల, సెప్టంబర్ 15, ( ప్రభాతవార్త )**

చర్ల మండలంలోని గన్నవరం క్రాస్ రోడ్డు అమ్మకానికి సిద్దంగా ఉన్న చిరుత పులి చర్మాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని అటవిశాఖ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబందించిన అటవిశాఖ అధికారి రంజిత తెలిపిన వివరాలు ఇలావున్నాయి. గత ఏడాది చర్ల మండలం కుర్నపల్లి చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో వణ్యప్రాణులే లక్షంగా చేసుకొని ఉచ్చులు అమర్చారు. వేటగాళ్ళు అమర్చిన ఉచ్చులో చిరుతపులి పడింది. దీంతో చిరుత చర్మాన్ని వేరుచేసి అమ్మకాలకు తెరలేపారు. కుర్నపల్లి గ్రామానికి చెందిన కోరం నారాయణ కిష్టారం పాడు గ్రామానికి చెందిన పొడియం దేవేందర్ పొడియం సంతోష్ దిర్ధో బండి బెస్త కొత్తూరు గ్రామానికి చెందిన అట్టం సాయికిరణ్ గుంపెనగూడెం గ్రామానికి చెందిన జిలకర్ర రాధాకృష్ణ ముఠా గా ఏర్పడి అమ్మాకాలకు తెరలేపారు. మంగపేట గ్రామానికి చెందిన వ్యక్తితో బేరాలు చేసేందుకు ప్రయత్నింగా వారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పథకం ప్రకారం వారిని నమ్మించి అదుపులోకి తీసుకొని అటవిశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన అటవిశాఖ అధికారులు ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని చిరుత చర్మాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఆరుగురుపై వణ్యపాణి సంరక్షణ చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్లు రేంజర్ వెల్లడించారు.

# సత్తుపల్లి జెవిఆర్ ఓసి నీ సందర్శించిన సింగరేణి డైరెక్టర్

మొదటి పేజీ తరువాయి..



సరికొండ వెంకటాచారిలుపూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్, జెవిఆర్, కృష్టారం ఓసిల ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, ఏరియా ఇంజనీర్ సోమశేఖర రావు, జే వి ఆర్ సి హెచ్ పి ఎస్ ఈ, పి సాయినాథ్, పర్చేస్ ఆఫీసర్ ఎం మోహన్, ఎస్ఓఎంలు బి రాజేశ్వరరావు, బుడగం రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎం తిరుపతి, ఎం మురళి, సీనియర్ పిఓ కె శ్రీనివాస్, వెల్ఫేర్ అధికారులు శ్రీనివాస్, దారా కావ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ ఢీ వ్యక్తి మృతి

దుమ్ముగూడెం: ప్రభాతవార్త







ఇసుక లారీల వేగానికి ఒక నిండు ప్రాణం బలైపోయింది దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇసుక లారీ ఢీ కొట్టడంతో లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మద్ది రాము(45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు చర్ల వైపు నుండి ఇసుక లోడుతో భద్రాచలం వైపుకు వెళుతున్న లారీ లక్ష్మీనగరం గ్రామ శివారులో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన మద్ది రాము అనే వ్యక్తిని ఢీకొట్టింది దీంతో అతడు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు దీంతో లక్ష్మీ నగరం గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది ఇసుక లారీల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయంటూ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఒకపక్క భద్రాచలం చర్ల రహదారి శిథిలావస్థకు చేరడం మరోపక్క ఇసుక లారీలు అధికంగా తిరగడం ఈ ప్రమాదాలకు కారణం అవుతుంది సోమవారం రాత్రి ఇసుక లారీలను ఆపి లక్ష్మీనగరం యువకులు నిరసన వ్యక్తం చేశారు జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇదిలా ఉండగా అందరితో చనువుగా ఉంటూ మంచి వ్యక్తిగా పేరు పొందిన మద్ది రాము మృతి చెందడంతో లక్ష్మీనగరంలోని సానుభూతిని తెలుపుతూ వ్యాపారస్తులు బంద్ పాటించారు మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మద్ది రాము మృతదేహాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు భద్రాచలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించారు మృతుని కుటుంబాన్ని ఓదార్చారు మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు అలాగే లక్ష్మీనగరం గ్రామంలోని మృతుని ఇంటికి పలువురు రాజకీయ నాయకులు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు కలెక్టర్ కాన్వాయ్ కి తగిలిన నిరసన సెగ దుమ్ముగూడెం మండల పర్యటనకు మంగళవారం వచ్చిన కలెక్టర్కు లక్ష్మీనగరం గ్రామంలో నిరసన శాఖ తగిలింది ఆటువైపుగా వెళ్తున్న కలెక్టర్ కాన్వాయ్ ని గ్రామస్తులు నిలుపుదల చేసి తమ నిరసనను తెలిపారు ఇసుక లారీలు నిలుపుదల చేయాలని భద్రాచలం చర్ల రహదారి నిర్మించాలంటూ నిరసన తెలిపారు దీంతో పోలీసులు జోక్యం చేసుకొని నిరసనకారులకు నచ్చజెప్పి కలెక్టర్ కాన్వాయ్ ని పంపించారు




## హత్యాయత్నం కేసులో నిందితుడికి 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### రూ.41,500 జరిమానా విధించిన న్యాయస్థానం

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త.

ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడు మరుపల్లి రాంబాబు కు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.41,500 జరిమానా విధిస్తూ మొదటి అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు, ఖమ్మం గౌరవ న్యాయమూర్తి శ్రీమతి శివ రంజని తీర్పు చెప్పారు. ఖమ్మం వన్ టౌన్ లో క్రైమ్ నంబర్ 19/2024, సెక్షన్లు 307, 294(), 324, 506 ఐపిసి కింద ఖమ్మం చెరువు బజార్ చెందిన మరుపల్లి రాంబాబు 35 సం,,పై నమోదు అయిన కేసులో దర్యాప్తు అనంతరం పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది.కేసు దర్యాప్తు అధికారులు ఎస్సై రీ. వెంకటేష్, ఎస్సై యయాతిరాజ్, ఆధ్వర్యంలో దర్యాప్తు పూర్తిచేశారు. కేసు విచారణలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాపని స్వప్న న్యాయస్థానంలో వాదనలు వినిపించారు.కేసులో నిందితుడికి శిక్ష పడేలా సహకరించిన బ్రీఫింగ్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, పోలీసు అధికారులు, కోర్టు లైజన్ సిబ్బంది, ప్రాసిక్యూషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# అన్నదాతను నడ్డి ఇరుస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు...

చింతకాని ప్రభాత వార్తా సెప్టెంబర్ 15..



ఆరుగాలం శ్రమించి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకోవాల్సింది పోయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతంగాని నడ్డి ఇరుస్తున్నాయని అట్టి రైతన్నల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఎం చేపట్టిన మహా ధర్నాలో పోతినేని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పై ఎనలేని భారాలు మోపుతూ రైతుల్ని అనాది కాలం నుండి నేటి వరకు వారు శ్రమను దోచుకుంటూ రైతంగం పండించే పంటలకు మాత్రం గిట్టుబాటు ధరలు కల్పించకపోగా పంటలు పండించేందుకు కనీసం సాగర్ జలాలు కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు నాగార్జునసాగర్ లో 533 క్యూసెకుల నీటిమట్టం ఉంటే నీళ్లు వదిలేవారని నీళ్లు విడుదల చేయకుండా ఎలినోవా ప్రభావం సాకుతో రైతుల్ని ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు తెలంగాణ వ్యవసాయానికి మొదటి ప్రాముఖ్యత ఇస్తుందని ఈ సంవత్సరం మధిర నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 15 లక్షల క్వింటాల్ మొక్కజొన్నలు ధాన్యాన్ని పండించారని వాటిని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెడలో వంచి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత సిపిఎం పార్టీకి దక్కిందన్నారు యూరియా కట్టలు కావాలంటే యాప్ పేరుతో రైతాంగాన్ని అనేక కష్టాలు పెడుతుందన్నారు. యాప్ రద్దుచేసి రైతులకు నేరుగా సొసైటీల ద్వారా కట్టలు అందించేలా చూడాలన్నారు. రైతులు పండించిన పెసలు కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మడుపల్లి గోపాలరావు, దేశ బోయిన ఉపేందర్, వత్సవాయి జానకి రాములు, వెంకట నరసయ్య రౌతు అప్పారావు దొడ్డ చంద్రరావు మద్దిని బసవయ్య ఆలస్యం రవి, కృష్ణమూర్తి, యజ్జ నారాయణ ఒబినబోయిన అచ్చయ్య, కొండలరావు కాటబత్తిని వీరబాబు బాబురావు, నరేష్, మడుపల్లి కిరణ్ బాబు లింగం కోటి మాదినేని రవి కూచిపూడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వ్యభిచార ముఠా నిర్వాహకుడిపై పీడీ యాక్ట్



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలను వ్యభిచారంలోకి దింపి ఆర్థిక లాభాలు పొందుతున్న బత్తుల బాలకృష్ణ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం, చిరుమర్రి గ్రామానికి చెందిన నిందితుడు బత్తుల బాలకృష్ణ, 30సం,,ఆర్థిక లాభాల కోసం జిల్లాలో వ్యభిచార గృహాలను నిర్వహిస్తూ,మహిళలను వ్యభిచారంలోకి తీసుకువచ్చే అసాంఘిక, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితుడు బాలకృష్ణపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో, అనైతిక రవాణా, వ్యభిచార నిరోధక చట్టం కింద కేసులు నమోదయ్యాయి.2026 జనవరి 6న విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం గాంధీచౌక్లోని ఓ లాడ్జిలోని గది ని పోలీసులు దాడి చేశారు. వ్యభిచార కార్యకలాపాల కోసం లాడ్జిలో గది పొందేందుకు అధిక మొత్తంలో డబ్బు చెల్లించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బాలకృష్ణ, మేరెడ్డి సత్యవతి, లాడ్జి మేనేజర్ అలకుంట్ల శ్రీకాంత్ తో కలిసి కుట్రపూరితంగా వ్యవహరించినట్లు తెలిపారు. కాకినాడ కు చెందిన మహిళను ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని వ్యభిచారంలోకి తీసుకువచ్చినట్లు, ఖమ్మంకు తరలించి లాడ్జి గదిలో ఉంచి, కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు కేసు దర్యాప్తులో వెల్లడైంది.నిందితుడి నేర ప్రవర్తనను నిరోధించేందుకు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం, 1986 (పీడీ యాక్ట్) సెక్షన్ 3(2) కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసి చంచల్గూడ సెంట్రల్ జైలు కు తరలించారు.

# బీరు సీసాలతో యువకుడిపై దాడి..

### తలకు తీవ్ర గాయం బ్రెయిన్లో బ్లడ్ క్లాట్..

### ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స

కొత్తగూడెం క్రైమ్, ప్రభాతవార్త:





అక్రమ్ ఆస్పత్రిలో

ఎస్ఐఆర్ ఫారాలు ఇచ్చి తిరిగి వస్తున్న యువకుడిపై ఆరుగురు వ్యక్తులు బీరు సీసాలతో దాడి చేసిన ఘటన చుంచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ దాడిలో యువకుడి తలకు తీవ్ర గాయమై, బ్రెయిన్లో బ్లడ్ క్లాట్ ఏర్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం అతడు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి తండ్రి మహమ్మద్ మునీర్ చుంచుపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. రామాంజనేయ కాలనీకి చెందిన ఆయన కుమారుడు ఎం.డి. వసీం అక్రమ్ సదరు వార్డు మెంబర్కు ఎస్ఐఆర్ ఫారాలు ఇచ్చి తిరిగి వస్తుండగా కూలీలైన్కు చెందిన అస్మత్ అనుచరులుగా పేర్కొంటున్న ఆసిఫ్, రియాజ్, ఎం.డి. జావిద్తో పాటు మరో ముగ్గురు అతడిని అడ్డగించి దాడికి పాల్పడ్డారు. బీరు సీసాలతో తలపై కొట్టడంతో తీవ్ర గాయాలైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫెరోజ్తో ఎందుకు తిరుగుతున్నావంటూ దాడి చేసిన వారు, మరోసారి అతడితో తిరిగితే చంపేస్తామని బెదిరించినట్లు బాధితుడి తండ్రి ఆరోపించారు. తమకు రాజకీయ పలుకుబడి ఉందని, ఎవరూ ఏమీ చేయలేరంటూ నిందితులు బెదిరించినట్లు తెలిపారు. తీవ్ర గాయాల కారణంగా వసీం చికిత్స పొందుతున్నాడని, వైద్యులు మరికొన్ని రోజులు గడిస్తేనే పరిస్థితిపై స్పష్టత వస్తుందని చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడి చికిత్స కారణంగా పోలీసులకు ఫిర్యాదు చేయడంలో ఆలస్యమైందని మునీర్ పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై సమగ్ర దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.కొడుకును చంపేందుకు పక్కా ప్లాన్ చేశారంటూ తండ్రి ఫిర్యాదుతలపై బీరు సీసాతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన తన కుమారుడిని చంపేందుకు పక్కా ప్రణాళికతోనే దాడి జరిగిందని అతని తండ్రి మొహమ్మద్ మునీర్ ఆరోపించారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా ఎస్పీ అందుబాటులో లేకపోవడం తో ఎస్పీ కార్యాలయం ఎదుట విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఈ ఘటనలో అస్మత్తో పాటు మరో ఆరుగురు వ్యక్తులపై ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాజాగా తన కుమారుడు ఆపరేషన్ అనంతరం వెల్లడించిన మరిన్ని విషయాలను పేర్కొంటూ చుంచుపల్లి పోలీసులకు అదనపు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా అయింది. తన కుమారుడు ఎం.డి. వసీం అక్రమ్‌పై జరిగిన దాడిలో తలకు తీవ్ర గాయమై 36 కుట్లు పడ్డాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించి ఆపరేషన్ చేయించాల్సి వచ్చిందన్నారు. మూడు నెలల వరకు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న మధ్యాహ్నం నుంచి అస్మత్ తన కుమారుడిని వెంటాడినట్లు అక్రమ్ చెప్పాడని, అనంతరం రామాంజనేయ కాలనీలో కొందరితో కలిసి దాడి చేసినట్లు మునీర్ ఆరోపించారు. దాడి సమయంలో అక్రమ్ వద్ద ఉన్న బుల్లెట్ బైక్, పర్సును బలవంతంగా తీసుకెళ్లారని, పర్సులో రూ.15 వేల నగదు ఉన్నట్లు సెప్టెంబర్ 14న తన కుమారుడు చెప్పాడన్నారు. బైక్ కవర్లో పర్సు ఉన్నప్పటికీ నగదు కనిపించలేదని పేర్కొన్నారు. కుమారుడి ప్రాణాపాయ పరిస్థితి కారణంగా ఆసుపత్రి హడావుడిలో తొలుత ఇచ్చిన ఫిర్యాదులో ఈ వివరాలను పొందుపరచ లేకపోయానని మునీర్ తెలిపారు. అస్మత్ నుంచి తన కుమారుడితో పాటు కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఫిర్యాదుకు ఈ వివరాలను జత చేసి సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## గుండెపోటుతో పోస్టల్ ఉద్యోగి మృతి

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 15)

మండల పరిధిలోని కమలాపురం ఏబిపిఎం గా పనిచేస్తున్న చలపతి (30) అనే పోస్టల్ ఉద్యోగి గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు మృతుడు లక్ష్మీనగరం గ్రామంలో ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు రోజువారిలాగే ఉదయాన్నే లేచి వాకింగ్ కి వెళ్లి తిరిగి తన రూమ్ కి వచ్చే క్రమంలో గుండె నొప్పి రావడంతో కిందికి పడిపోయాడు దీంతో చుట్టుపక్కల ప్రజలు అతన్ని చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు అప్పటికే చలపతి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు మృతుడు చలపతి స్వగ్రామం అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామం




# కుక్కలు.. కోతుల బెడ ప్రజల భద్రతకు తక్షణ చర్యలు చేపట్టాలి

**భద్రాచలం, సెప్టెంబరు 15(ప్రభాతవార్త):**



భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో కుక్కలు, కోతుల బెడదను అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని సీపీఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సర్పంచ్ పూనెం కృష్ణకు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎంబీ నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పంచాయతీ సీపీఎం ఫ్లోర్‌లీడర్ బండారు శరత్‌బాబు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ పరిధిలో కుక్కలు, కోతులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయని తెలిపారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు తరచూ వాటి దాడులకు గురై గాయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లపై కుక్కల గుంపులు వెంటపడటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలపై దాడులకు పాల్పడుతున్న ప్రమాదకర కుక్కలను గుర్తించి, నిబంధనల ప్రకారం నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడంతో పాటు కుటుంబ నియంత్రణ (స్టెరిలైజేషన్) కార్యక్రమాలను చట్టబద్ధంగా చేపట్టాలని డిమాండ్ చేశారు.కోతుల బెడద అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్లపై చెత్తాచెదారం, ఆహార వ్యర్థాలు పేరుకుపోకుండా పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు.కుక్కలు, కోతుల సమస్యపై గ్రామపంచాయతీ పాలకమండలి సమావేశంలో ప్రత్యేకంగా చర్చించి, ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టేలా తీర్మానం చేయాలని సర్పంచ్ పూనెం కృష్ణను సీపీఎం నాయకులు కోరారు. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం 20వ వార్డు సభ్యురాలు ఇరప అనసూయ, పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, ఎస్.డి. ఫిరోజ్, ఎస్. అజయ్‌కుమార్, కుంజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం ఇంజినీర్లకు ఘన సన్మానం

**భద్రాచలం కల్చరల్, సెప్టెంబరు 15(ప్రభాతవార్త):**



భద్రాచలం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద వినాయక చవితి వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వినాయక స్వామివారి ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంజినీర్లకు సన్మానంసెప్టెంబరు 15న ఇంజినీర్స్ డే సందర్భంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఇంజినీర్లను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్ రంగంలో ఇంజినీర్లు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.అనంతరం వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, యూనియన్ నాయకులు, సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా కొలువైన గణనాథుడు భక్తుల పూజలు అందుకుంటున్న విఘ్నేశ్వరుడు

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 15)**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలంలో అనేక గ్రామాల్లో గణనాథుడు కొలువైయున్నాడు దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది మండపాల్లో కొలువైన విఙ్ఞేశ్వరుడికి భక్తులు పూజలు నిర్వహించారు వివిధ రూపాలతో కొలువైయున్న విగ్నేశ్వరున్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజించారు దుమ్ముగూడెం గ్రామం హెడ్ లాక్స్ వద్ద కొలువై ఉన్న గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పోయింది దుమ్ముగూడెం లక్ష్మీ  ్మనగరం బండిరేవు పర్ణశాల తదితర గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలను ఏర్పాటు చేసి గణనాథుని పూజలు నిర్వహించారు ఈ



## గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

### అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సూచన

**భద్రాచలం, సెప్టెంబరు 15(ప్రభాతవార్త):**




గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సూచించారు. భద్రాచలం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సర్పంచులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణతో కలిసి గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే శాఖల వారీగా సమీక్షి ంచారు. గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, ప్రజల నుంచి వస్తున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి అవసరమైన పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజా సమస్యలకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపాలని కోరారు. అభివృద్ధి పనుల్లో శాఖల మధ్య సమన్వయం మరింత పెంచాలని స్పష్టం చేశారు.సమావేశంలో భద్రాచలం తహసీల్దార్ రవి, స్పెషల్ ఆఫీసర్ బి.అప్పారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి చెరుకుమిల్లి శ్రీనివాసరావు, మండల ఎంఈఓ బెక్కంటి శ్రీనివాస్, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటింటా పోషణ కార్యక్రమం

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 15)**



ఇంటింటా పోషణ సంబరాలు కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి హెల్త్ సబ్ సెంటర్లో అంగన్వాడి సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది అద్వర్యం లో గ్రామస్థులకు ఆర్నోగ్యపై అవగాహన కల్పిస్తూ వారితో ప్రతిజ్ఞ చేయించారు వర్షకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలగురించి వ్యాధుల నివారణకు ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ఆవరణలో నీరు నిలవలేకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆహారపదార్థాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు తెలిపారు ప్రజలు అనారోగ్యానికి గురైతే తక్షణమే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి వారి సలహాలను పాటించాలని అన్నారు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి టీచర్ ఆశ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు

## కృష్ణసాగర్ గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ తాటి వాణి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామపంచాయతీల సమస్యల పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సారపాక మేజర్ పంచాయతీ సర్పంచ్ కిషోర్ నాయక్, బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, లక్ష్మీ  ్మపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వరరెడ్డి, అంజనాపురం సర్పంచ్ నరసింహారావు, మొరంపల్లి బంజర సర్పంచ్ బొర్రా సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## కోకో క్రీడల్లో దుమ్ముగూడెం విద్యార్థుల ప్రతిభ

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 15)**



దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల11 తేదీన ప్రారంభమ య్యాయి ఈ క్రీడా పోటీలో దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 17 బాలుర విభాగం లో ఖో ఖో లో ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులపై దుమ్ముగూడెం పాఠశాల విద్యార్థులు విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు ఈ క్రమంలో జోనల్ అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలకు పార్థు ఖో ఖో నుండి శశాంత్ ఖో ఖో అండర్ 14 నుండి కార్తీక్ జోనల్ క్రీడలకు ఎంపికైనారు మండల స్థాయి పోటీలలో 2018 2019 సంవత్సరం లో జరిగిన క్రీడలు తరువాత మరల ఈ సంవత్సరం 2026 2027 లో కొత్తపల్లి లో జరిగిన పోటీలలో విజయం సాధించి, విజేతలు గా నిలిచారు విద్యార్థులు చదువు తో పాటు ఆటపాటలో కూడా నైపుణ్యం కలిగి ఉండాలని మంచి మంచి క్రీడల్లో పాల్గొని విజేతలు గా నిలవాలని దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శాస్త్రి ఆకాక్షి ంచారు పాఠశాల క్రీడలకు హాజరైన విద్యార్థులకు పిడి చైత్యన పాఠశాల హెచ్ఎం శాస్త్రి సిబ్బంది గ్రామ పెద్దలు అభినందలు తెలియచేశారు




# ప్రభుత్వ విద్యను కాపాడటంలో రేవంత్ ప్రభుత్వం విఫలం

**ఖమ్మం కేంద్రంగా ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి**

**ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి**

**పిడిఎస్‌యు నిరసన కార్యక్రమం**

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 15, ప్రభాత వార్త:

తెలంగాణలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ ఆరోపించారు. పి డి ఎస్ యూ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ యూనివర్సిటీ సబ్ క్యాంపస్ ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు




విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను నిలిపివేసి మూసివేసిన పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాకు ఖమ్మం కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై అసెంబ్లీ సాక్షి గా చర్చించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్నత విద్యకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు, నిర్మాణంలో ఉన్న విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా మంత్రులు చొరవ చూపాలని అన్నారు. జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని, ఈ ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెంచిన బస్సు పాస్ చార్జీలను తగ్గించి ఉచిత బస్సు పాస్‌లు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక అనేక మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక, ఉన్నత విద్యలో ప్రవేశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా నాయకులు సురేష్, నగర అధ్యక్షులు హరి చంద్ర ప్రసాద్, నవ్య, కావ్య, అలేఖ్య నవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 10 శాతం ఎస్టీ రిజర్వేషన్‌కు గుర్తుగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన నాయకుడు కేసీఆర్**

**కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్15(ప్రభాత వార్త)

తెలంగాణలో గిరిజనులకు 6 శాతం నుంచి 10 శాతానికి ఎస్టీ రిజర్వేషన్ పెంచి అమలు చేసిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్మరించుకుంటూ, ఖమ్మంలో తెలంగాణ భవన్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో వైరా ఎమ్మెల్యే చంద్రావతి అధ్యక్షతన గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి మాట్లాడుతూ... గిరిజనుల దశాబ్దాల ఆకాంక్షను




గుర్తించి 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన, రాజకీయ ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కల్పించిన ఘనత కేసీఆర్ గారిదేనని పేర్కొన్నారు. 10 శాతం రిజర్వేషన్ అనేది కేవలం శాతం పెంపు కాదు. గిరిజన యువత విద్య, ఉద్యోగాలు, భవిష్యత్తుకు ఇచ్చిన హక్కు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం గిరిజనుల స్వయం పాలనకు వేసిన బలమైన పునాది అని అన్నారు. ధరావత్ శంకర్, బాణోత్ కొండా, బాణోత్ కిషన్, లకావత్ గిరిబాబు, మంచా నాయక్, భుక్యా కృష్ణా, బాణోత్ కిషన్ నాయక్, బాణోత్ బాలాజీ నాయక్, బాణోత్ భిక్షం, బాణోత్ రెడ్డియా నాయక్, మాళోత్ నాగేశ్వర్ రావు, శంకర్ నాయక్, జర్పులా వీరన్న, తేజావత్ రామ్మూర్తి తదితరులు స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గిరిజన ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సెప్టెంబర్ 17న నిర్వహించనున్న కార్యక్రమాల్లో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని, 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ సాధనకు ఉన్న చారిత్రాత్మక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని కోరారు. వసంత – సర్పంచ్, బదావత్ అనుషా, బుగ్లోత్ మాధవి, బాణోత్ దిక్షం నాయక్, జర్పులా బాలాజీ, బోడా మంచా నాయక్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, అమర్ సింగ్, మాజీ జెడ్పీటీసీ, బోడా వీరకుమార్ మాజీ సర్పంచ్, భుక్యా సాయి స్టూడెంట్ ఆర్గనైజేషన్, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఖమ్మం కలెక్టరేట్, సెప్టెంబర్15(ప్రభాత వార్త)



సెప్టెంబర్ 17న ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్ర పటానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మం జిల్లా ఆదివాసీ అధ్యక్ష పదవికి దరఖాస్తుల ఆహ్వానం

**డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పిలుపు**

ఖమ్మం సెప్టెంబర్ 15, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదివాసీ(ఎస్ టి)డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆదివాసీ(ఎస్ టి) డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్ష పదవి కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఔత్సాహిక అభ్యర్థుల నుండి నేడు 16 బుధవారం న ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదివాసి ఉపాధ్యక్షులు కూరాకుల మల్లికార్జున జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ల సమక్షంలో జరుగుతుందని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ భావజాలం కలిగి ఉండి, పార్టీ కొరకు నిబద్ధతతో పనిచేయాలనుకునే ఔత్సాహిక అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రులు

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ లోని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరములు నుండి గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ గణేష్ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు గణపతి పూజ కార్యక్రమం లో శెట్టి రంగారావు సత్యవతి, జవ్వాజి శ్రీనివాసరావు ఉమారాణి, శ్రీకాంత్ రెడ్డి దంపతులు, గరికపాటి ప్రసాద్ రజని, జనార్దన్ దంపతులు స్వామి వారిని వివిధ రకాల పూలతో, పత్రి తో పూజించి అనంతరం స్వామి వారికి ఇష్ట మైన కుడుములు, ఉండ్రాళ్ళు, నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు తాళ్లూరి సోమయ్య, కటుకోట ఉపేందర్, నాంపల్లి శంకరయ్య, వెంకటనారాయణ, చిలకా కోటయ్య , కొక్కుల మాధవరావు , ఏటుకూరి కోటేశ్వరరావు, దేవి శెట్టి వెంకటేశ్వర్లు నాగరాజు, ఎస్ వి చారి, భావు సింగ్ మరియు రాపర్తి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో గణపతిని పూజించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# సుడా పార్కును పరిశీలించిన ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

రఘునాథపాలెం, సెప్టెంబర్ 15(ప్రభాత వార్త)

రఘునాథపాలెం మండలంలో స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుడా పార్కును సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, వైస్ చైర్మన్ అభిషేక్ ఆగస్త్య గతో కలిసి పరిశీలించారు. పార్కులో ఉన్న మౌలిక వసతులు, పారిశుధ్యం, నిర్వహణ, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించిన చైర్మన్, అక్కడి సమస్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్కును ప్రజలకు మరింత ఉపయోగకరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. సుడా పార్క్ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు కుటుంబ సమేతంగా సందర్శించేందుకు అనువుగా పార్కు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చైర్మన్ తెలిపారు. అనంతరం రఘునాథపాలెం సర్పంచ్ మరియు నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ దుర్గాప్రసాద్ మరియు వైస్ చైర్మన్ అభిషేక్ ఆగస్త్య గార్లకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, రఘునాథపాలెం మండల సర్పంచ్, ముఖ్య నాయకులు మాజీ కార్పొరేటర్ కమర్తపు మురళి, శేఖర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు గౌస్, సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, నాయకులు మదారి సైదారావు, రఘునాథపాలెం మండల్ నాయకులు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో స్మార్ట్ ఇంజినీరింగ్‌కు బాటలు

**సింగరేణిలో ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని సింగరేణి సంస్థలో 59వ ఇంజినీర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఉన్న విశ్వేశ్వరయ్య చౌక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ!!ఎం) ఎం.తిరుమలరావు పాల్గొని విశ్వేశ్వరయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ నిర్మాణంలో ఇంజినీరింగ్ రంగం కీలకమని, విశ్వేశ్వరయ్య చూపిన మార్గం నేటి ఇంజినీర్లకు ఆదర్శంగా నిలుస్తోందని ఈ సందర్భంగా డైరెక్టర్లు పేర్కొన్నారు. సాధారణ స్థాయి నుంచి ప్రపంచ ప్రఖ్యాత ఇంజినీర్‌గా ఎదిగిన విశ్వేశ్వరయ్య దేశానికి గర్వకారణమన్నారు. ఆయన జయంతిని ఇంజినీర్స్ డేగా జరుపుకోవడం ద్వారా ఇంజినీరింగ్ రంగానికి ఆయన చేసిన సేవలను



స్మరించుకునే అవకాశం లభిస్తోందన్నారు. ప్రస్తుత కాలంలో సాంకేతికత వేగంగా మారుతున్న నేపథ్యంలో ఇంజినీర్లు ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. నూతన ఆవిష్కరణలు, డిజిటలైజేషన్‌ను వినియోగిస్తూ నాణ్యమైన, పర్యావరణహితమైన ప్రాజెక్టులకు రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి వంటి భారీ సంస్థలో భద్రత, ఉత్పత్తి సామర్థ్యం, వనరుల సమర్థ వినియోగం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఇంజినీర్ల బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు. ఈ ఏడాది ఇంజినీర్స్ డేను 'ఆవిష్కరణ మరియు డిజిటలైజేషన్ ద్వారా స్థిరమైన భవిష్యత్తు కోసం స్మార్ట్ ఇంజినీరింగ్' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక నైపుణ్యంతో పాటు విలువలు, నాణ్యత, బాధ్యతాయుతమైన విధానాలను పాటిస్తూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రాజెక్టులను నిర్మించడమే విశ్వేశ్వరయ్యకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమానికి ఇన్‌చార్జి జీఎం (సివిల్) ఆర్.సతీష్‌బాబు అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబరరావు, సీఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, జీఎంలు ఏ.మనోహర్, జి.దేవేందర్, సీహెచ్.శ్రీనివాస్, ఎం.రామనాధం, కె.శ్రీనివాసులు, డీజీఎం జి.సూర్యనారాయణ, ఎస్ఈ పి.రాజేంద్రప్రసాద్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు ధర్మధారా ట్రస్ట్ ఆపన్న హస్తం

**గడ్డిగుట్ట జీపీఎస్ పాఠశాలలో స్కూల్ బ్యాగులు, స్టేషనరీ పంపిణీ**

**కొత్తగూడెం టౌన్ , ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:**



లక్ష్మీ మ్రదేవిపల్లి మండలంలోని మారుమూల గ్రామమైన గడ్డిగుట్ట జీపీఎస్ పాఠశాల విద్యార్థులకు ధర్మధారా చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. రూప్లా నాయక్ అధ్యక్షతన, బటర్‌ప్లై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ధర్మధారా చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, ఇతర స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ సంతోష్ నాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎం బి. శంకర్ చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులతో పాటు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని, ధర్మధారా ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అనంతరం ధర్మధారా ట్రస్ట్ కోఆర్డినేటర్ రూప్లా నాయక్ ను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీదిళిశ బి. రమేష్, ఉప సర్పంచ్, ప్రధానోపాధ్యాయురాలు బేబీ రాణి, ఉపాధ్యాయులు, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు లావుడ్యా ప్రసాద్, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గణేష్ విగ్రహ ప్రతిష్ఠ

**పాల్వంచ, సెప్టెంబర్ 15, ప్రభాత వార్త:**

వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఆదివారం శ్రీ గణేష్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుడు నాని శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమం ఎటువంటి లోటుపాట్లు లేకుండా, నిర్విఘ్నంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చలవాది ప్రకాష్, కార్యదర్శి చలవాది రాజ్యలక్ష్మి మ్ర, గుడెపు శ్రీనివాస్, పెండ్యాల కృష్ణ తదితర నిర్వాహకులు ప్రత్యేకంగా పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాడ గణేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా, 40వ డివిజన్ కార్పొరేటర్ అడుసు మల్లి సాయిబాబా, కార్పొరేటర్ బత్తుల మధుచంద్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులకు గణేష్ చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి మ్ర, పెండ్యాల సతీష్, తాటికొండ సురేష్, దాసరి కిరణ్ కుమార్‌తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, వర్తక సంఘం ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో



## వైభవం శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**పాల్వంచ, సెప్టెంబర్ 15, ప్రభాత వార్త:**

మండలంలోని పాండురంగాపురం గ్రామపంచాయతీలో శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, కార్యక్రమం విజయవంతంగా సాగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## వినాయక చవితి సందర్భంగా శ్రీ కనకదుర్గ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**పాల్వంచ, సెప్టెంబర్ 15, ప్రభాత వార్త:**



కె.పి.జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం గణపతి నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, విశేష అర్చనలు, అలంకరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఆలయం లోపల నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలను ఈసారి ఆలయం వెలుపల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తి పారవశ్యంలో పాల్గొన్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎ.విజయ్‌కుమార్, విగ్రహ దాతలు పాకాల వెంకట్రావు-నాగలక్ష్మి మ్ర దంపతులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పీహెచ్సీకి డాక్టర్లు కరువు..!

**మూడు నెలలుగా ఎంబిబిఎస్ వైద్యులు లేక అరకొర సేవలు**

**సాయంత్రం తర్వాత అత్యవసర వైద్యం లభించడం లేదు**

**ఇద్దరు ఎంబిబిఎస్ వైద్యులను తక్షణమే ఏర్పాటు చేయాలి**

**కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి**

**సుజాతనగర్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త.**

ప్రాథమిక వైద్యం అందించాల్సిన సుజాతనగర్ పీహెచ్‌సీ వైద్యుల కొరతతో సతమతమవుతోంది. మూడు నెలలుగా పూర్తిస్థాయి ఎంబీబీఎస్ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. పీహెచ్‌సీలోని ఒక వైద్యుడు పీజీకి వెళ్లగా.. మరో వైద్యుడిని గుండాల, పెనగడప, చంద్రుగొండ తదితర ప్రాంతాలకు డిప్యుటేషన్‌పై పంపారు. దీంతో ప్రస్తుతం బీఏఎంఎస్ అర్హత



కలిగిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ)తోనే సేవలు కొనసాగుతున్నాయి. పీహెచ్‌సీ పరిధిలో 12 సబ్ సెంటర్లు, 12,759 కుటుంబాలు, సుమారు 45,755 మంది జనాభా ఉన్నారు. సుజాతనగర్‌తో పాటు పరిసర మండలాల ప్రజలు కూడా ఈ కేంద్రంపై ఆధారపడుతున్నారు. రోజుకు 80 నుంచి 130 వరకు ఓపీ వస్తున్నా తగిన వైద్యులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. పీహెచ్‌సీలో కేవలం ఐదు పడకలు మాత్రమే ఉండటంతో ఇన్‌పేషెంట్ సేవలు పరిమితమయ్యాయి. అత్యవసరంగా చికిత్స అవసరమైన సమయంలో బెడ్ దొరకక రోగులు అవస్థలు పడుతున్నారు. ఓపీ, జనాభాకు అనుగుణంగా పడకల సంఖ్య పెంచాలని స్థానిక కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి డిమాండ్ చేశారు. సొంత ల్యాబ్ లేక రక్త నమూనాలను కొత్తగూడెం జీజీహెచ్ హబ్‌కు పంపిస్తున్నారు. ఫలితాలు రావడానికి రెండు నుంచి మూడు రోజులు పడుతుండటంతో అత్యవసర వైద్యం అవసరమైన వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే సేవలు అందుతున్నాయి. 24 గంటల వైద్య సేవల కోసం గతంలో ప్రతిపాదనలు పంపినా అమలు కాలేదు. సాయంత్రం తర్వాత అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి అని 45 వేలకు పైగా జనాభా ఉన్న ప్రాంతానికి ఎంబీబీఎస్ వైద్యులు లేకపోవడం దారుణమన్నారు. స్థానిక వైద్యులను డిప్యుటేషన్‌పై ఇతర ప్రాంతాలకు పంపడంతో పీహెచ్‌సీ సేవలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. సమస్యను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వెంటనే ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులను నియమించి, 24 గంటల సేవలు అందుబాటులోకి తేవడంతో పాటు పడకలు, ల్యాబ్ సదుపాయాలు పెంచాలని ఆమె డిమాండ్ చేశారు.

# విముక్తి కోసం మహోన్నత పోరాటం

## సాయుధ పోరాటంలో బ్రాహ్మణపల్లి చారిత్రక కేంద్రం

బోనకల్, ప్రభాతవార్త:



నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి చారిత్రక పాత్ర పోషించిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏనుగు గాంధీ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాల్లోని అమరులు కొంగర అప్పయ్య, నల్లమల్ల సత్యం స్థూపాల వద్ద సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా సాయుధ పోరాట యోధుడు, సీపీఐ సీనియర్ నాయకుడు పారుపల్లి రాఘవులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ అగ్రనాయకులు నడయాడిన బ్రాహ్మణపల్లి ఉద్యమానికి నాయకులు, కార్యకర్తలను అందించిన కేంద్రంగా నిలిచిందన్నారు. రావెళ్ల జానకిరామయ్య వద్ద శిక్షణ పొందిన గాదె మాధవరెడ్డి, పారుపల్లి పుల్లయ్యలు బ్రాహ్మణపల్లిని కేంద్రంగా చేసుకుని పరిసర గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. గ్రామ ప్రజలు దళ సభ్యులకు ఆశ్రయం, ఆహారం అందిస్తూ ఉద్యమానికి అండగా నిలిచారని, అందుకే బ్రాహ్మణపల్లికి "ప్రతి కుటుంబంలో ఒక యోధుడు" అనే గుర్తింపు వచ్చిందన్నారు. 1948లో కలకోటలో జరిగిన దాడిలో గాదె మాధవరెడ్డి అమరుడయ్యారని, ఆయన త్యాగం నేటికీ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తోందని గాంధీ అన్నారు. పారుపల్లి పుల్లయ్య మధిరతో పాటు ఇల్లందు, కొత్తగూడెం, బూర్గంపహాడ్, భద్రాచలం ప్రాంతాల్లో ఉద్యమాన్ని విస్తరించేందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. చండ్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య తదితర అగ్రనాయకులు బ్రాహ్మణపల్లిలో బస చేసి సమావేశాలు నిర్వహించారని తెలిపారు. నాటి యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఏలూరి రమేష్, సిపిఐ నాయకులు పారుపల్లి నరసింహారావు, గుడిద కృష్ణ, మడుపల్లి వెంకటేశ్వర్లు, చావా నాగయ్య, కొంగర కృష్ణయ్య, వంగల హనుమంతరావు, రావుల వీరాస్వామి, ఏనుగు రామకృష్ణ, చావా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణకు విద్యార్థులు ఉద్యమించాలి

బోనకల్, ప్రభాతవార్త :



నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా పిలుపునిచ్చారు. మంగళవారం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడంతో పాటు కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న విద్యా వ్యయం, పరీక్షల లీకేజీలు, ఉద్యోగాల కొరతతో విద్యార్థులు, నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు పథకం అమలు కాకపోవడం విచారకరమన్నారు. నిర్మాణంలో ఉన్న బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు సెప్టెంబర్ 18, 19 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా 27వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కౌన్సిల్ ఎన్నిఅనంతరం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏఐఎస్ఎఫ్ నూతన కౌన్సిల్‌ను 21 మంది విద్యార్థులతో ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్షుడిగా జె. ఉపేంద్ర, కార్యదర్శిగా ఏ. నాగచైతన్య, ఉపాధ్యక్షులుగా ఎం. పల్లవి, హేమంత్, సహాయ కార్యదర్శులుగా సాయికుమార్, జ్యోతిర్మయి ఎన్నికయ్యారు. మరో 14 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మధిర డివిజన్ నాయకులు ఎస్కే కాశీం, బాజీ, బోనకల్ మండల నాయకులు సుధాకర్, వెంకట్‌తో పాటు కళాశాల విద్యార్థులు సంతోష్, గౌతమ్, బాల ప్రశాంత్, రాజేశ్వరి, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## మధిర ఏరియా ఆసుపత్రిలో తనిఖీ చేసినచైర్ పర్సన్ సామినేని సుజా త

మధిర సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత కోరారు. మంగళవారం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో తనిఖీలు చేశారు. వార్డులకు వెళ్లి రోగులనుపలకరించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, డాక్టర్ల పనితీరు, మందుల పంపిణీ తీరుపై ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న భోజన వసతుల నాణ్యతను స్వయంగా పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పీడియాట్రిక్ (చిన్న పిల్లల) వార్డును సందర్శించి, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అనంతరం ఆసుపత్రి రికార్డులు, సిబ్బంది హాజరుపట్టికను క్షుణ్ణంగా పరిశీలించారు. విధులకు గైర్హాజరైన వారి వివరాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ప్రధానధ్యేయమన్నారు. వైద్యులు, సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనైనా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు.



నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన వినాయక నవరాత్రుల సందర్భంగా విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి మధిర చెరువు ట్యాంక్ బండ్ పై ఏర్పాట్లును చైర్పర్సన్ పర్యవేక్షించారు. మధిర పట్టణ సీఐ దోమల రమేష్ ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్ తో కలిసి ప్రతి ఏడాది నిర్వహించే కార్యక్రమంలో చేపడుతున్న పనులను లైటింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిరియాల వెంకట రమణ గుప్త, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ రమణ నాయక్, బోడెపుడి రేవతి నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, దోర్నాల వెంకట రవి తదితరులు ఉన్నారు.




## సాగర్ జలాలు విడుదల



బోనకల్, ప్రభాతవార్త :

మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతోనాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేశారు బీబీసీ కాలువ ద్వారా నీరు, బోనకల్ మండలనీకి చేరింది వర్షాభావంతో ఎండిపోతున్న పంటలకు సాగర్ నీరు త్రాగు నీరు, చెరువు లు కుంటలు నీటి కల సంతరించుకున్నాయి నింపడంతో రైతులకు ఊరుట లభించింది నీటి విడుదలతో పంట కు ప్రాణం పోసినట్టు అయిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు సాగునీరు అందడంతో పంటలను కాపాడుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు ఈ యల్నీనో ప్రభావం ఉన్న ముందు చూపుతూ ప్రజా ప్రభుత్వం సాగు నీరు త్రాగు నీరు విడుదల చెయ్యడం జరిగింది గ్రామంలో రైతులు అందరూ ఈ అవకాశం నీ సద్వినియోగం చేసుకోవాలి కోరినరూ, బోనకల్ మండల రైతులు బట్టి విక్రమార్కకి ప్రత్యేక అభినందనలు తెలిపారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, పైడిపల్లి కిషోర్, పిల్లల మరి నాగేశ్వరావు, బద్రు నాయక్, యార్రం శెట్టి సుబ్బారావు, కందుల పాపారావు గూడా నరసయ్య శాస్త్రి పాల్గొన్నారు

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవమే బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,



మధిర, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

సెప్టెంబర్ 17తెలంగాణ చరిత్రలో ఒకమరుపురానీ చారిత్రక ఘట్టమని బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మధిరలో ఆయన విలేకరులతో మాట్లాడుతూనిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన చారిత్రక సందర్భాన్ని తెలంగాణ విమోచన దినోత్సవంగా గౌరవించడం ప్రతి ఒక్క తెలంగాణ పౌరుని బాధ్యత అన్నారు. హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటే కావని, వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి వేర్వేరని స్పష్టం చేశారు. నిజాం పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో భాగమైందని, ఆ చారిత్రక ఘట్టాన్ని విలీన దినం, ప్రజా పాలన దినం వంటి పేర్లతో పలుచన చేయడం చరిత్రను ల వక్రీకరించడమేనన్నారు. ముమ్మాటికి విమోచన దినోత్సవం గానే పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరావు, అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,, జిల్లా నాయకులు చిలివేరు సాంబశివరావు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 21 నుండి మార్కెట్ ఆధ్వర్యంలో మిర్చి కొనుగోలు

తల్లాడ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

వైరా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి తల్లాడ మండలం మల్లారం మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి వి వెంకటేశ్వర్లు తెలిపారు కోల్డ్ స్టోరేజీల నుండి మిర్చి శాంపిల్స్ తీసుకువచ్చి మల్లారంలోని మార్కెట్ గోడౌన్ వద్ద వేలం నిర్వహించడం జరుగుతుందని వ్యాపారులు రైతులు అవకాశాన్ని సదిరినము చేసుకోవాలని కార్యదర్శి తెలిపారు

వార్త



# కొలువుదీరిన.. గణనాథులు





భద్రాచలంలో..



పాల్వంచలో..



సత్తుపల్లిలో..



భద్రాచలంలో..



కల్లూరులో..



పాల్వంచలో..



బూర్గంపాడులో..



ఇల్లందులో..



కొత్తగూడెంలో..



రుద్రంపూర్‌లో..



కొత్తగూడెంలో..

# రోగి భద్రతే ప్రథమ ప్రాధాన్యత

## బస్తీ దవాఖానాల్లో వైద్య సేవలు, మందులు, పరీక్షా కిట్ల లభ్యతపై డీఎంహెచ్ఓ సమీక్ష

## గర్భిణులకు ఆరోగ్య అవగాహన..

## సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్





**ఇల్లందు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ప్రపంచ రోగి భద్రతా వారోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ మంగళవారం ఇల్లందు పట్టణంలోని ఎల్‌బీఎస్ నగర్, హమాలీ బస్తీ బస్తీ దవాఖానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కొమరారం, రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వైద్య సేవల నిర్వహణ, రోగుల భద్రత, మందుల లభ్యత, ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఎల్‌బీఎస్ నగర్ బస్తీ దవాఖానాలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, రోగుల హాజరు, మందుల నిల్వలు, వైద్య పరికరాలు, ప్రయోగశాల పరీక్షలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్తపోటు పరీక్షలకు అవసరమైన బీపీ పరికరంతో పాటు ఇతర అవసరమైన సామగ్రిని వెంటనే సమకూర్చుకోవాలని సిబ్బందికి సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మందులు, వైద్య సామగ్రిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. హమాలీ బస్తీ దవాఖానాలో సిబ్బంది అందుబాటు, వైద్య సేవల నిర్వహణను పరిశీలించిన డీఎంహెచ్ఓ మలేరియా పరీక్షా కిట్లు, మధుమేహం, రక్తపోటు నియంత్రణకు సంబంధించిన మందుల లభ్యతపై ఆరా తీశారు. ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందేలా అవసరమైన మందులు, పరీక్షా కిట్లను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు.

**గర్భిణులకు ప్రత్యేక ఆరోగ్య అవగాహన**

పీహెచ్‌సీ కొమరారంలో వైద్య సిబ్బందితో సమావేశమైన డీఎంహెచ్ఓ ప్రపంచ రోగి భద్రతా వారోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ప్రతి రోగికి సురక్షితమైన, నాణ్యమైన, సమయానుకూలమైన వైద్య సేవలు అందించడం వైద్య సిబ్బంది బాధ్యత అన్నారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన గర్భిణులతో మాట్లాడి గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనలు పాటించడం, పోషకాహారం తీసుకోవడం, ప్రమాద సంకేతాలను గుర్తించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ గర్భిణులకు అవసరమైన కౌన్సెలింగ్, నిరంతర పర్యవేక్షణ అందించాలని సిబ్బందికి సూచించారు. రాబోయే మూడు నెలల ప్రసవ అంచనా తేదీల క్యాలెండర్‌ను పద్ధతిగా నిర్వహిస్తూ ప్రతి గర్భిణీ వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని , అవసరమైన ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**రోగి భద్రతపై సిబ్బందికి అవగాహన**

పీహెచ్‌సీ రొంపేడులో వైద్య సిబ్బందితో సమావేశమైన డీఎంహెచ్ఓ రోగి భద్రత, నాణ్యమైన వైద్యం, పరిశుభ్రత, మందుల వినియోగం, రోగులకు సరైన ఆరోగ్య సమాచారం అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. వైద్యం అందించడంతో పాటు వ్యాధుల నివారణ, మందుల వినియోగ విధానం, పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రతి రోగికి ఆరోగ్య విద్య అందించాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు లభించి రోగనిరోధకశక్తి మెరుగుపడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలు, ఆరోగ్య శిబిరాలు, ఇంటింటి సందర్శనలు, ఇతర ప్రజారోగ్య కార్యక్రమాల సమయంలోనూ ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి స్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్ సూచించారు.



# దొంగ ఫోన్లు కొంటే కఠిన చర్యలు!

## సాఫ్ట్‌వేర్ మార్చినా.. ఐఎంఈఐ మార్చినా వదిలిపెట్టం

## మొబైల్ షాపుల యజమానులకు భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ హెచ్చరిక

**భద్రాచలం (క్రైమ్), ప్రభాతవార్త**

దొంగిలించిన సెల్‌ఫోన్లను కొనుగోలు చేసినా.. సరైన ధ్రువపత్రాలు లేకుండా వాటి సాఫ్ట్‌వేర్‌ను మార్చినా కఠిన చర్యలు తప్పవని భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ మొబైల్‌ఫోన్ వ్యాపారులను హెచ్చరించారు. భద్రాచలం డివిజన్‌లో ఇటీవల వరుసగా సెల్‌ఫోన్లు అపహరణకు గురవుతున్న నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని సెల్‌ఫోన్ హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. బిల్, గుర్తింపు ధ్రువపత్రాలు లేకుండా రిపేర్, అన్‌లాక్ కోసం ఎవరైనా సెల్‌ఫోన్ తీసుకొస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కేవలం అధిక లాభాల కోసం అనుమానాస్పద ఫోన్లను కొనుగోలు చేయడం, వాటి సాఫ్ట్‌వేర్ మార్చడం, ఐఎంఈఐ నంబర్లను మార్చడం వంటి చర్యలకు పాల్పడొద్దని స్పష్టం చేశారు. దొంగిలించిన ఫోన్లను వినియోగంలోకి తీసుకురావడానికి సహకరించడం ద్వారా దొంగతనాలకు పరోక్షంగా ప్రోత్సాహం కల్పించినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వ్యాపారులను కూడా నేరంలో భాగస్వాములుగా పరిగణించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొబైల్‌ఫోన్ వ్యాపారులు ప్రతి ఫోన్ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద లావాదేవీలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నేరాల నియంత్రణలో వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీఎస్పీ సూచించారు.

# గంజాయి సరఫరా, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు నివారణపై ప్రత్యేక దృష్టి పట్టాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**



గంజాయి వినియోగించే అవకాశం ఉన్న నిర్మానుష ప్రాంతాలు, శివారు ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాలు, పాడుబడిన భవనాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నిర్మానుష ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి వినియోగం, విక్రయాలు, సరఫరాకు పాల్పడే వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి సరఫరా చేస్తున్న ప్రధాన వ్యక్తులను గుర్తించి, వారి నెట్‌వర్క్‌ను ఛేదించడంతో పాటు వినియోగదారులను కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు నిరంతర నిఘా, తనిఖీలు, అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. సైబర్ నేరాల నియంత్రణకు సమర్థవంతమైన వ్యూహంతో ముందుకు వెళ్లాలని, సైబర్ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి, నేరాల వెనుక ఉన్న మొత్తం నెట్‌వర్క్‌ను ఛేదించేలా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి, బ్యాంకులు-ఆర్థిక సంస్థలతో సమన్వయం చేసుకుంటూ మోసపోయిన నగదును వీలైనంత త్వరగా ఫ్రీజ్ చేయించి బాధితులకు తిరిగి అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలు, ఓటీపీ మోసాలు, ఫేక్ లింకులు, సోషల్ మీడియా మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్‌రూట్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రధాన రహదారులు, జంక్షన్లు, ప్రమాదకర మలుపుల వద్ద నిరంతర నిఘా, వాహన తనిఖీలు చేపట్టాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, ఆధారాలను పకడ్బందీగా సేకరించి, నిందితులకు శిక్ష పడే విధంగా కోర్టు కేసులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దర్యాప్తు పూర్తయిన కేసుల్లో పెండింగ్‌లో ఉన్న ఛార్జ్‌షీట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేసి కోర్టుల్లో దాఖలు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. కేసుల దర్యాప్తులో జాప్యం జరగకుండా ప్రతి కేసును నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని, పెండింగ్ కేసులను అధికారులు స్వయంగా సమీక్షిస్తూ దర్యాప్తు పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా పకడ్బందీ దర్యాప్తు, బలమైన ఆధారాల సేకరణ, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ రమణమూర్తి, సాంబరాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కోయ, గోండి భాషల ప్రామాణీకరణ, డిక్షనరీ రూపకల్పనపై జాతీయ స్థాయి వర్క్‌షాప్

## 8 రాష్ట్రాల నుంచి 120 మంది ప్రతినిధులు

**భద్రాచలం, సెప్టెంబరు 15(ప్రభాతవార్త)**



కోయ, గోండి భాషల ప్రామాణీకరణ, డిక్షనరీ రూపకల్పనపై జాతీయ స్థాయి వర్క్‌షాప్ భద్రాచలంలో నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. అక్టోబరు 2 నుంచి 6వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరిగే 12వ జాతీ య కోయ గోండి భాషా ప్రామాణీకరణ, డిక్షనరీ వర్క్‌షాప్ ఆహ్వాన పత్రికలను మంగళవారం రాత్రి తన చాంబర్‌లో ఆదివాసీ ప్రతినిధుల సమక్షంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడు తూ.. వర్క్‌షాప్‌కు ఐటీడీఏ ఆతిథ్య సహకారం అందిస్తోందన్నారు. జాతీయ గోండి కోయ భాషా ప్రామాణీకరణ, డిక్షనరీ, రికగ్నైజేషన్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఝార్ఖండ్, అసోం రాష్ట్రాల నుంచి సుమారు 120 మంది కోయ, గోండి భాషా ప్రతినిధులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. కోయ, గోండి భాషల పరిరక్షణ, ప్రామాణీకరణతోపాటు డిక్షనరీ రూపకల్పనకు ఈ వర్క్‌షాప్ దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రముఖులు, భాషా నిపుణులు, ఆదివాసీ ప్రతినిధులు, సంబంధిత వర్గాల వారందరినీ వీలైనంత ఎక్కువగా ఆహ్వానించాలని సూచించారు. కార్యక్రమంలో కోండ్రు వీరాస్వామి, సీనియర్ కోయ భాషా రిసోర్స్ పర్సన్ పాయం వెంకటరత్నం, కారం దారయ్య, ఇర్ప రాధాకృష్ణమూర్తి, కాక రాజు, కణితి రామకృష్ణ, వీసాల శ్రీలక్ష్మి ౣ, మడివి గురుత్వ, మడివి సూక్ష ౣ తదితరులు పాల్గొన్నారు.




# గణపతికి ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:**
మణుగూరు మండలంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన అన్ని మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అశోక్ నగర్ లో నిర్వహించిన మహా గణపతి 10వ నవరాత్రి మహోత్సవాల్లో మణుగూరు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మణుగూరు పట్టణంలోని కూరగాయల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అదే విధంగా





ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ వర్తక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన 40వ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.ఈ పూజా కార్యక్రమాల్లో స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ, గణనాథుని దివ్య ఆశీస్సులతో పినపాక నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. వ్యాపార, వర్తక రంగాలు మరింత అభివృద్ధి చెంది ప్రజలు మేలు జరగాలని కోరుకున్నారు.ఈ అన్ని కార్యక్రమాల్లో





మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కూరగాయల మార్కెట్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీల నిర్వహకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయంకు సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త,**
సెప్టెంబర్ 15: పినపాక నియోజకవర్గ అభివృద్ధికి రూ. 186 కోట్ల హామ్ నిధులు మంజూరు చేయించడంతో పాటు గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయం ప్రతిపత్తికి దోహదపడేలా పంచాయతీ రాజ్ చట్టం-2018 సెక్షన్ 70(3) కి సవరణ చేయడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూమణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయాలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, ఒరుగంటి రమేష్ బాబు, కిషోర్ శివరాం నాయక్, గాండ్ల సురేష్, దొబ్బల వెంకటప్పయ్య, గాదె కేశవరెడ్డి, బోడ రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణిలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:**
సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, లేనిపక్షంలో ఎన్నికలు జరిగే వరకు నిర్వహించే అన్ని అధికారిక సమావేశాలకు అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని మణుగూరు ఏరియా టిబిజికెఎ స్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పిలుపు మేరకు మణుగూరు ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్లలో అధికారులకు వినతిపత్రాలు



అందజేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర రావు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గుర్తింపు సంఘాల కాలపరిమితి ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కార్మిక సంక్షేమం, సంస్థ ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. ఎన్నికల నిర్వహణలో జాప్యం చేయడం వల్ల కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోందని, ఒటుతోనే సమాధానం చెప్పేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వరరావు, సుద్దాల సంపత్ కుమార్, జంగం రాజ్ కుమార్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలకు నిరసన



**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానిస్తూ పుస్తకం రచించారంటూ మాల జేఏసీ ఆధ్వర్యంలో అశ్వాపురం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.జేఏసి నాయకులు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేసి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను కించపరిచే వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గౌరవాన్ని రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మద్దెల అన్నపూర్ణ,తోటమళ్ళ నిర్మల,చెలికాని శ్రీను,రావుల రాధమ్మ,మేకల భాస్కర్,జూపెల్లి ధ్రువకుమార్,మోహన్ నాయక్, మంద రాంబాబు,తోట రమేష్, ఉండేటి రాజేష్,మేకల జార్జ్ పాల్గొన్నారు.

# ఇంజినీర్ల పాత్ర అత్యంత కీలకం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం భారతరత్న, ప్రసిద్ధ ఇంజినీర్ దార్శనికుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతి పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. దేశ నిర్మాణంలో, మౌలిక వసతుల కల్పనలో ఇంజినీర్ల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజా సంక్షేమానికి, దేశ అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. విశ్వేశ్వరయ్య ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని సింగరేణి ఇంజినీర్లు తమ నైపుణ్యాన్ని వినియోగిస్తూ ఉత్పాదకత, భద్రత, నాణ్యత పెంపునకు మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టూ డి. వెంకట రామారావు, ఏజీ ఎం (ఐఈడీ ) సీహెచ్. రాంబాబు, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్,



డీజీఎం (సివిల్) శివ ప్రసాద్, ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్, ఏరియా సేఫ్టీ అధికారి జి. నాగేశ్వర రావు, పర్యావరణ అధికారి జే. శ్రీనివాస రావు, హెచ్‌డీ (క్వాలిటీ) నాగరమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, ఎస్ఈ (పర్చేస్) సుదర్శన్ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, డీవైఎస్ ఈ (సివిల్) కే. రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు కే. శ్రీనివాస్, వి. రామేశ్వర రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రకటించాలి.

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:**
సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు మంగళవారం మేలపురం సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి,ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన కమ్యూనిస్టుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని ఆయన కోరారు.నిజాం నిరంకుశ పాలన,భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటం భూమి,భుక్తి,విముక్తి, సమానత్వం కోసం జరిగిందన్నారు.1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలన కొనసాగిందని,భూస్వాములు,దేశ్‌ముఖ్‌ల ఆధిపత్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు.ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య,బద్దం ఎల్లారెడ్డి,మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ తదితరులు పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వేలాది మంది రైతులు,కార్మికులు, ప్రజలు ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేశారని కమటం వెంకటేశ్వరావు అన్నారు.ఈ పోరాటంలో సుమారు 5,000 మంది ప్రాణత్యాగం చేశారని, 1948



సెప్టెంబర్ 17న తెలంగాణ నిజాం పాలన నుంచి విముక్తి పొందిందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా సుమారు 24 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ జరిగిందని ఆయన తెలిపారు. దేశ చరిత్రలోనే ఇది అత్యంత కీలకమైన రైతాంగ పోరాటాల్లో ఒకటని,ఈ పోరాట చరిత్రను భావితరాలకు అందించేందుకు పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. చారిత్రక వాస్తవాలను పక్కనపెట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని ఆయన విమర్శించారు. రాజకీయ స్వార్థం కోసం చరిత్రను మతపరమైన కోణంలో చూపించే ప్రయత్నాలు సరికాదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా ప్రకటించి,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను విద్యార్థుల పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్,ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు రాయపూడి రాజేష్,సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఏడెల్లి కమలాకర్,జక్కుల రామచందర్, కొత్తపల్లి సత్యనారాయణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు అక్కినపల్లి నాగేంద్ర, ఏఐవైఎఫ్ నాయకులు రెడ్డిబోయిన వెంకన్న,బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.



**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 15**

రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ కోరారు మంగళవారం మండల పరిధిలో రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బెలూన్లు ఎగరవేసి భారీ ర్యాలీతో మండల కేంద్రమంలో చుట్టేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై చర్చించేందుకు ఈ జాతీయ మహాసభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ మహాసభలకు రైతాంగ సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐకేఎస్ నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండ జిల్లాలో భారీ ఎత్తున ఈ జాతీయ రైతు సభలు ఉంటాయని ఈ సభలకు గ్రామ మండల జిల్లా నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని కార్యక్రమం జయప్రద చేయాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై చూపిస్తున్న చవితి ప్రేమను అరికట్టేందుకు రైతన్న అనేక సమస్యలను చర్చించేందుకే ఈ జాతీయ మహాసభలను భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచి రైతులకు కావలసిన సబ్సిడీలు గిట్టుబాటు ధరలు ఇలా అనేక సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ చర్చలు జరుగుతాయి అన్నారు

### పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కెసిఆర్ కి పోలిక ఎక్కడిది

**కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నవి నిరాధార ఆరోపణలని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి మంగళవారం అన్నారు. ప్రజల కోసం అనునిత్యం పనిచేస్తూ కేవలం1 రూపాయి జీతం తీసుకుంటున్న గొప్ప నాయకులు పొంగులేటి పై నిరాధార ఆరోపణలు చేయ డం బిఆర్ఎస్ పార్టీకే చెల్లిందని అన్నారు. కోట్ల రూపాయల జీతం తీసుకుంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఫాం హౌస్ లో జీవితం గడపుతున్న కేసిఆర్ కు పొంగులేటి గారికి పోలిక ఎక్కడ వుంది అన్నారు. 22ఏ ఈ రోజు కొత్తగా ప్రజా ప్రభుత్వంలో తిసుకువచ్చినది కాదని బిఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని ఇది వారి హయం నుండే కొనసాగుతావున్నది,దానిని సవరణ చేసేందుకు పొంగులేటి నిర్వరమంగా, నిరంతరయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటిలు ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం అని, పేదవాడికి అవసరమైన ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు,సన్నబియ్యం, మహిళ సంఘాలకు వడ్డీలేని ఋణాలు, మహిళ సంఘాల కు బస్సులు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు,మహిళలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వంలో పునాది వేసామన్నారు.కులాల పేరిట విభజించి లోన్లు ఇస్తా అని చెప్పి ప్రజలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది, కెసిఆర్‌దేఅన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని చేసిన ప్రజలు నమ్మె పరిస్థిలో లేరు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరారు.

## వైభవంగా వినాయక చవితి వేడుకలు గణనాథుడికి ప్రత్యేక పూజలు



**ఇల్లందు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ఇల్లందు మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య స్వగృహంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.సోమవారం ఉదయం ప్రత్యేకంగా ప్రతిష్ఠించిన శ్రీ గణనాథుడికి వేద మంత్రోచ్చారణల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించారు. అనంతరం వినాయకుడికి నైవేద్యాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ దండు సారయ్య మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినం ప్రతి ఇంటా ఆనందాలు, ఐశ్వర్యాలు నింపాలని, విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. సమాజంలో ఐకమత్యం, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వార్డు ప్రజలు పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందారు.

### పలు స్కూళ్లను సందర్శించిన డీఈఓ వాసంతి



**టేకులపల్లి ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల టేకులపల్లి మండల పరిషత్ పాఠశాల వెంకటియా తండా పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ఈ సందర్భంగా టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వెంకయ్య యొక్క బోధనను పరిశీలించి తగు సూచనలు చేశారు రికార్డులను పరిశీలించి తదుపరి సందర్శించిన లోపు అన్ని రికార్డులు సరిచేయాలని పాఠశాల సిబ్బందిని సూచించారు తండా సందర్శించి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ఏ వెంకట్రావు బోధనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాలల రికార్డులు పరిశీలించి తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో టి మాధవరావు అల్లూరి రెడ్డి ఎం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు




## ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ల చోరీ ముగ్గురు నిందితులు అరెస్ట్



**టేకులపల్లి ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద వాహన తనిఖీ చేస్తుండగా కొత్తగూడెం నుండి టేకులపల్లి వైపుకు వస్తున్న ఆటోలో కాపర్ వైర్లు దొంగతనం చేస్తున్న ముగ్గురు నిందితులని టేకులపల్లి ఎస్సై తిరుపతి పట్టుకున్నారు డిఎస్పి వెంకన్నబాబు తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండల చుట్టుపక్కల గ్రామాలైన ముత్యాలంపాడు, కోయగూడెం, శాంతినగర్, సులానగర్, తొమ్మిదో మైలు తండా, కోక్య తండా, బోడు ఏరియా పెట్రం చేలక, వ్యవసాయ భూమి లోని ట్రాన్స్ఫార్మర్లు లను చోరీ చేసి వాటిలోని కాపర్ వైర్లను దొంగలించిన కాపర్ వైర్లు సుమారు 178. 5 ఐదు కేజీలు సుమారు 357,000 ఉండనున్నట్లు దొంగిలించిన కాపరువైలు ను సంతోష్ ఆటోలో తరలించి పాల్వంచలోని సాయిరాం స్క్రాప్ షాప్ లో తెలకలపల్లి బాబు కి అమ్ముతున్నారని నేరం ఒప్పుకున్నారు నిందితుల వద్ద నుండి ఒక ఆటో నెంబర్ టీఎస్ 04 యుఏ 9 7 6 8 నో స్వాధీనపరుచుకున్నారు నిందితుల వివరాలు ఏ వన్ పల్లపు వెంకటేష్, 30 సంవత్సరాలు పెనగడప గ్రామం చుంచుపల్లి మండలం ఏ టు రౌతు రమేష్ 34 సంవత్సరాలు ఏ 3 వేముల సంతోష్ ఆటో డ్రైవర్ ఫరారి లో ఉన్న వారు ఏ ఫోర్ తెలగలపల్లి బాబు ఏ5 సాయిరాం పాల్వంచ నిందితులను టేకులపల్లి సిఐ సత్యనారాయణ ఎస్సై తిరుపతి ఏఎస్ఐ నరసింహారావు సిబ్బందిని డిఎస్పి వెంకన్న బాబు అభినందించారు అభినందించారు

### గిరిజనుల అభ్యున్నతికి కేసీఆర్ కృషి చిరస్మరణీయం




**ఇల్లందు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, గిరిజనులకు రిజర్వేషన్ శాతాన్ని 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు.భారత రాష్ట్ర సమితి రాష్ట్ర గిరిజన నాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం ఇల్లందు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గిరిజన ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో రాజకీయ అవకాశాలు పెంచేందుకు రిజర్వేషన్లను 10 శాతానికి పెంచడం, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గురుకుల పాఠశాలలు స్థాపించడం, సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడం వంటి నిర్ణయాలు కేసీఆర్ ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు.పోడు భూముల సమస్యను పరిష్కరించి అర్హులైన గిరిజన రైతులకు హక్కు పట్టాలు అందించిందని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17న ప్రతి తండా, ప్రతి గూడెంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ఈ సమావేశంలో ఆంగోత్ బిందు, దిండిగాల రాజేందర్, సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవిలాల్ నాయక్, లక్కినేని సురేందర్, అబ్దుల్ జబ్బార్, శీలం రమేష్, రంగనాథ్, భూక్య దల్ సింగ్, బొమ్మెర్ల వరప్రసాద్, తాత గణేష్, బోడబాలు నాయక్, బర్మావతులాల్ సింగ్, బండారి శీను, జేకే శీను తదితరులు పాల్గొన్నారు.

# యువత మద్యం ,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...

### గ్రామంలో విద్యార్థులు గోమతినీ స్ఫూర్తిగా తీసుకోవాలి

**చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 15**

...పల్లెల్లో విద్యార్థులు మద్యం చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టపడి ఇష్టంతో చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎస్సై జి నరేష్ పేర్కొన్నారు మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన తోటకూరి గోమతి తొలి ప్రయత్నంలోనే నీట్ యూజీ పరీక్షలో అఖిల భారత స్థాయిలో,రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించటం అంతేకాకుండా గ్రామం నుంచి ఎంబీబీఎస్ చదువుతున్న తొలి విద్యార్థిగా గోమతి నిలవడం గ్రామానికి



గర్వకారణమని గ్రామస్తులు పలువురు ప్రముఖులు మంగళవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గ్రామ యువకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు(శివ) ఆధ్వర్యంలో గోమతిని, ఆమె తల్లిదండ్రులు తోటకూరి సత్యం-అరుంధతి దంపతులను కూడా సన్మానించారు అలాగే ఇటీవలే మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం మధిరలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న సామినేని వంశీకృష్ణ ను గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. గోమతి, వంశీ సాధించిన విజయాలు గ్రామంలోని విద్యార్థులు, యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు యువత మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, ఉద్యోగ రంగాల్లో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొత్తపల్లి మల్లేశ్వరరావు,పోతగాని పుల్లారావు,వట్టికూటి వీరబాబు, తాళ్లూరి శివ, మోహనా చారి, సామినేని ఫణికృష్ణ తో పాటు గ్రామ పెద్దలు ..అమరనేని గోపయ్య, తమ్మినేని బుచ్చయ్య, మడిపల్లి కిరణ్ బాబు, కట్ట రాములు, తోటకూరి వెంకటేశ్వర్లు, ఏటుకూరి మోహన్ రావు, వేషాల సూర్యనారాయణ, సామినేని శ్రీనివాస్, వేషాల వెంకటేశ్వర్లు, బండి శ్రీనివాస్, షేక్ పుల్లయ్య, పాతూరి శ్రీను, షేక్ ఏసోబు, సామినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# నల్ల బంగారమవుతున్న కోకో సాగు

**అంతర్ పంటతో రైతులకు**

**కాసుల వర్షం!**

**కోకో కంపెనీ కిలో కోకో గింజల**

**ధరను రూ. 330 గా ప్రకటన**

**దమ్మపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

తీయదనం అందులోనూ చాక్లెట్ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. అందువల్లనే భారత్ దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా చాక్లెట్ల వినియోగం పెరుగుతుండటంతో కోకో సాగుకు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతమైన ఆదరణ లభిస్తోంది. యూరప్ దేశాల్లో అయితే మరీ ఎక్కువ. ఈ చాక్లెట్ తయారీకి ఉపయోగపడేదే కోకో. ఒక్క చాక్లెట్ మాత్రమే కాదు.. కాఫీ, కేకుల తయారీలోనూ దీనిని వాడతారు. ఫలితంగా కోకో అంతర్జాతీయంగా మంచి గిరాకీ కలిగిన ఎగుమతి పంటగా గుర్తింపు పొందింది. అంతే కాకుండా ఇటీవల కోకో ధర కూడా అమాంతం పెరగడంతో ఈ పంటకు ఆదరణ పెరుగుతోంది. ముఖ్యంగా ఐరోపా, ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లో దీనికి డిమాండ్ ఎక్కువగా ఉంది. మరోవైపు ఆఫ్రికన్ దేశాల్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి తగ్గడంతో దేశీయ కోకో



సాగుకు విశేష మార్కెట్ లభిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో రైతులు కొబ్బరి, పామాయిల్ తోటల్లో దాదాపు 800 ఎకరాల్లో కోకోను అంతర్ పంటగా పండిస్తున్నారు. కొబ్బరి తోటల్లో ఏడాదికి దాదాపు 6 టన్నులు, పామాయిల్ తోటల్లో 3 టన్నుల వరకు దిగుబడి వస్తుండటంతో రైతులకు ప్రధాన పంటతో పాటు అదనపు రాబడి లభిస్తోంది. 13 సెప్టెంబర్ 2026 నాటికి తెలంగాణ కోకో కంపెనీ కిలో కోకో గింజల ధరను రూ. 330 గా నిర్ణయించింది. మారుతున్న మార్కెట్ పరిస్థితులలో కూడా తక్కువ పెట్టుబడితో ఈ రకమైన ఆదాయం రావడం రైతులకు ఎంతో ఊరట కలిగిస్తోంది. గతంలో కోకో గింజల ధర రూ.110 నుండి రూ.170 వరకూ ఉండగా ప్రస్తుతం కోకో గింజల ధర భారీగా పెరుగుతోంది. ప్రస్తుతం దాదాపు రూ.300ల నుండి రూ.350ల వరకూ కేజీ ధర పలుకుతోంది. దీంతో రైతులకు అదనంగా ఆదాయం వస్తుండటంతో రైతుల చూపు కోకో సాగుపై పడింది. దమ్మపేట మండలంలో కోకో అంతర్ పంటగా సాగు చేస్తున్నారు రైతులు. ప్రధానంగా కొబ్బరి, పామాయిల్ తోటల్లో కోకో పంటలు సాగు అవుతున్నాయి. ఒక ఏడాదికి కొబ్బరిలో అంతర్ పంటగా ఉన్న కోకో పంట దాదాపు 6 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. అదే విధంగా పామాయిల్ లో అంతర్ పంటగా ఉన్న కోకో ఏడాదికి 3 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. దీంతో సాగులో ఉన్న రైతులకు అదనంగా ఆదాయం పెరిగింది. అంతే కాకుండా కోకో సాగుకు సంబంధించి రైతులకు పెట్టుబడి కూడా నామమాత్రంగా ఉండటం, పంట వేసిన మూడేళ్ళకు ఆదాయం సమకూర్చడంతో రైతులు ఈ సాగుపై ఆసక్తి చూపుతున్నారు.



# ఆదిదేవుడు గణేశుడి ఆశీస్సులే మనందరికీ శ్రీరామరక్ష

**డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

ఆదిదేవుడు గణేశుడి ఆశీస్సులే ప్రజలందరికీ శ్రీరామ రక్ష అని, వినాయకుని ఆశీర్వాదం సకల జనులకు ఉండాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలో వినాయక చవితి సందర్భంగా సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు. పాల్వంచలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల మండపాలను కొత్వాల సందర్శించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లోరి గూడెం, రాంనగర్, బీసీఎం రోడ్డులో బేతంశెట్టి విజయ్ ఏర్పాటు చేసిన మండపం, రాహుల్ గాంధీనగర్,



కాంట్రాక్టర్స్ కాలనీ లో, బాపూజీ నగర్ లో తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో, పాత పాల్వంచలో పాత మున్సిపల్ ఆఫీస్ ఆంజనేయ స్వామిగుడి వద్ద, తూర్పు బజార్, ముదిరాజ్ బజార్, బాలల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలను కొత్వాల సందర్శించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఏ శుభకార్యం తలపెట్టినా ముందుగా గణేషుని పూజిస్తే, సర్వ విఘ్నాలు తొలగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కార్పొరేటర్ సీరపు సుగుణ, నాయకులు, ఎస్. వి.ఆర్.కె ఆచార్యులు, నూకల రంగారావు, వై.వెంకటేశ్వర్లు, సాదం రామకృష్ణ, చిన్నపండు, బూసి శ్రీను, యాటా నాని, కొండూరి లక్ష్మణ్, బుల్లెట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో ...కుక్కలు

**రోడ్లపై గుంపులుగా సంచారం**

**భయాందోళనలో ప్రజలు**

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల గ్రామాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది. కుక్కలు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా ప్రధాన రహదారి, అర్బన్ కాలనీ, మోడల్ కాలనీలలో చంటి పిల్లలు, రోడ్లపైకి రాకుండా తల్లిదండ్రులు కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పరిస్థితులు. పాఠశాలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు, నడిచి, సైకిల్ పై వెళ్లే వారు సైతం వీటి బారిన పడుతున్నారు. దీనితో



విద్యార్థులు ప్రాణాలను అర చేతుల్లో పెట్టుకొని పాఠశాలకు చేరుకుంటున్నారు. రాత్రి వేళల్లో రోడ్లపై ఒంటరిగా వెళ్లే మహిళలు, చిన్నారులు,, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వారిని గుంపులుగా కుక్కలు వెంబడిస్తూ వాహనానికి అడ్డుగా రావడంతో వాహనదారుడు అదుపుతప్పి క్రింద వడి గాయాల పాలైన సంఘటనలు చాలానే ఉన్నాయి. వీధి కుక్కలు రాత్రి వేళల్లో ఆరుపులతో ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. వీధి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలి... వీధి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల పలుమార్లు కోరుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల సంఖ్య పెరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, దూకుడుగా ప్రవర్తించే కుక్కలను గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూడాలని కోరుతున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల బెడదను అరికట్టాలని, కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## దమ్మపేట మండలంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ఆధ్యాత్మిక శోభతో మైమరపించిన గ్రామాలు!**

**దమ్మపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**



దమ్మపేట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో నిర్వహించారు. గ్రామాల్లోని వీధులు, ప్రధాన కూడళ్లలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో విభిన్న రూపాల్లో కొలువుదీరిన లంబోదరుడి విగ్రహాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా సాగాయి. బొజ్జ గణపయ్యకు ఇష్టమైన ఉండ్రాళ్లు, కుడుములు, మోదకాలను నైవేద్యంగా సమర్పించి, 21 రకాల పత్రితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంధ్యా సమయంలో ధూపదీప నైవేద్యాలు, మహా హారతులతో మండపాలన్నీ కాంతులీనాయి. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక పోలీసు అధికారులు సూచించారు. మండపాల వద్ద ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షి ంచారు. రాబోయే నవరాత్రుల కాలంలో పలు సాంస్కృతిక, భక్తి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

**పూజలో పాల్గొన్న మెచ్చా:**

మాజీ ఎమ్మెల్యే, బిఆరఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరరావు మండలంలోని తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## భక్తిపారవశ్యంలో యాగశాల

**కన్నులపండువగా విఘ్నేశ్వర దీక్షాపరుల**

**ప్రత్యేక పూజలు, హోమాలు!**

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

గణపతి నవరాత్రులలో భాగంగా యాగశాల ప్రాంగణంలో విఘ్నేశ్వర దీక్షా ధారులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక శోభతో విలసిల్లాయి. ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్చారణలు, ధూపదీప నైవేద్యాల నడుమ వివిధ హోమాలు, అభిషేకాలు అత్యంత వైభవంగా సాగాయి. పురోహితుల ఆధ్వర్యంలో సర్వ విఘ్నాలు తొలగి, ఐశ్వర్యం ప్రాప్తించాలని స్వామి వారికి పంచామృతాలతో దివ్య అభిషేకం నిర్వహించారు. అదే విధంగా లక్షీ ్మ గణపతి హోమం, చండీ హోమం, నవగ్రహ హోమం, సుబ్రహ్మణ్యేశ్వర హోమాన్ని నిర్వహించారు. విఘ్నేశ్వరుని దివ్య అనుగ్రహంతో పూజా కార్యక్రమాలన్నీ ఎంతో భక్తిశ్రద్ధలతో, శోభాయమానంగా ముగిశాయి. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు.



## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి .

కారేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని బజ్జ తండా గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని భజ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. భజ్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు చేతుల మీదుగా బొక్కలతండా ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యార్థులకు స్వయంగా షూస్ అందజేసి, వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా వారు మరింత ఉత్సాహంగా పాఠశాలకు హాజరై విద్యలో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం సర్పంచ్ చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా పాఠశాల వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మొక్కలు నాటినట్లు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విజయలక్ష్మి, మంగీలాల్, అంగన్వాడీ టీచర్ రజని, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా మిర్చి కొనుగోళ్లు



వైరా సెప్టెంబర్ 15 (ప్రభాత వార్త)

వైరా వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి క్రయవిక్రయాలపై మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు అధ్యక్షతన సోమవారం ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కొనుగోళ్ల ప్రక్రియ, ధరలు, భద్రత, మార్కెట్‌లో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలపై చర్చించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిర్చి కొనుగోళ్లు పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని చైర్మన్ సూచించారు. రైతులకు తగిన గిట్టుబాటు ధర లభించేలా వ్యాపారులు సహకరించాలని, మార్కెట్‌లో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులకు తావులేకుండా అధికారులు, వ్యాపారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ పంటను మార్కెట్‌కు తీసుకువచ్చిన సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాపా సుధాకర్ డైరెక్టర్లు మోత్కూరు వెంకటేశ్వరరావు, ఎస్.కె మోలాలి ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి ళి సంతోష్ కుమార్, మిర్చి ఇన్స్పెక్షన్ టీం రి నరేందర్, వీరాంజనేయులు సుమన్ పృథ్వీరాజ్. డి నిర్మల సెక్రటరీ ఏన్కూర్, ఇన్చార్జి సెక్రటరీ వైరా వి వెంకటేశ్వర్లు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు మరియు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు

## చేతన ఫౌండేషన్ సేవలు ఎంతో అమూల్యం...

చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 15..



.చేతన ఫౌండేషన్ నేరడ గ్రామ వాసి కనగాల శశికుమార్ సంయుక్త ఆధ్వర్యంలో చింతకాని మండలం నేరడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నేతాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం ఫౌండేషన్ బాధ్యులు ముత్తినేని సురేష్ మాట్లాడుతూ చదువే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. . ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడం చేతన ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూసరి.నేతాజీ, ఉప సర్పంచ్ బాలయేసు, చేతన ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, మాదినేని నరసింహారావు, చంద్రకాని నవీన్, కనగాల.వెంకటేశ్వరరావు, రజనీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ శాంతమ్మ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భర్తకు తలకొరివి పెట్టిన భార్య

వైరా టౌన్ సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త)



భర్తను కోల్పోయిన విషాదంలో భార్యే తలకొరివి పెట్టిన ఘటన వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో అందరినీ కంటతడి పెట్టించింది. 9వ వార్డుకు చెందిన పువ్వాల వెంకటేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమవారం ఆయన అంత్యక్రియలను నిర్వహించారు. వెంకటేశ్వరరావు భార్య పువ్వాల కళావతి తన భర్తకు తలకొరివి పెట్టారు. భార్యే భర్తకు తలకొరివి పెట్టడం అక్కడున్న వారిని తీవ్రంగా కలచివేసింది. వెంకటేశ్వరరావు అంత్యక్రియల కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ దగ్గరుండి పర్యవేక్షించారు. కుటుంబ సభ్యులకు అండగా నిలిచి అంత్యక్రియలు సజావుగా జరిగేలా ఏర్పాట్లను స్వయంగా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కిరణ్, కర్నాటి హనుమంతరావు, పొదిలా హరినాథ్, కోసూరి శ్రీనివాసరావు, కొల్లి రమేష్, మద్దెల రవి, మల్లు రామకృష్ణ, పెద్దపోలు లక్ష్మయ్య, సరిపుడి కోటేశ్వరరావు, సర్పంచ్ రాము, పాశం రవి, వెంకట్, సరిపుడి రాము, పుల్లారావు, మధు తదితరులు పాల్గొని వెంకటేశ్వరరావుకు నివాళులర్పించారు.

## మండపాలలో కొలువుతీరిన గణనాథులు



కారేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

గణాలకు అధిపతి అయిన వినాయకుడు జన్మించిన సందర్భంగా 9 రోజుల పాటు జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలలో కొలువుతీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు బుధవారం ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా తమ పిల్లలకు మంచి



విద్యాభ్యాసం సమకూరాలని కోరుతూ ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గ్రామాల్లో పోటీలు పడి ప్రతి వార్డులోను కూడా మండపాలు ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించారు. మండపాల్లో వినాయకుడిని కొలువు దీర్చి, ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన తర్వాత, ఎంతో ఘనంగా గణపయ్యను గంగమ్మ ఒడికి చేరుస్తుంటారు. బొక్కలతండ గ్రామములో సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు విజయ దంపతుల అధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి పుజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని మాదారం సీతారామ ఆలయం కారేపల్లి ,బీసీ కాలనీ, మాణిక్యారం, గుడి తండా , గాదెపాడు, ఎర్రబోడు, ముత్యాల గూడెం, చీమలపాడు, గాంధీనగర్ తదితర గ్రామాలతో పాటు మండలంలోని మిగిలిన గ్రామపంచాయతీలలో వాడవాడల మండపాలు నిర్మించి ,గణేష్ విగ్రహాలను కొలువు తీర్చారు. మండపాలలోని గణనాథున్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తూ, ఆట పాటలతో సందడి చేస్తూ, ఈ 9 రోజులు భక్తి పారవశ్యంలో మునిగిపోతారు. పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను సైతం నిర్వహించి, ఆ గణనాథుడి ఆశీస్సులు పొందుతున్నారు. కుల, మతాలకు అతీతంగా ఆ గణనాథుని అందరూ పూజించడం విశేషంగా చెప్పుకోవచ్చు.




## మురికి నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ విడుదల



కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం లో దోమల నివారణకు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వ ర్యంలో సిబ్బంది మంగళవారం తగు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించా రు. మురికి నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ ను వది లారు. క్లోరినేషన్ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి. అనురాధ, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

మండలం కెప్టెన్ బంజర గ్రామం లో లబ్ధి దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ ఆరెం అచ్చమ్మ మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ అచ్చమ్మ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతా యి అన్నారు ఈ కార్యక్రమంలో జిపిఓ వెంకన్న, సెక్రటరీ రామ్‌లాల్, రేషన్ డీలర్ విజయ్, ఉపసర్పంచ్ పవన్, ప్రజాప్రతి నిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శివాలయం పునర్నిర్మాణ పనులు పరిశీలించిన మాతాజీ

కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

కామేపల్లి లో సుమారు నాలుగు కోట్లతో పునర్నిర్మాణం చేస్తున్న





శివాలయాన్ని మంగళవారం వన ఆశ్రమ పీఠాధిపతి యోగిని చంద్రకాళి ప్రసాద్ మాతాజీ పరిశీలించారు. పూర్తిగా శిల్పాలతో నిర్మిస్తున్న కట్టడాన్ని చూసి అభినందించారు. గ్రామం లో కోట్లాది రూపాయలు ఖర్చుతో గురు హరిహర మహా క్షేత్రం నిర్మించుకోవ డం గ్రామస్తుల పుణ్య ప్రదామని అభివర్ణించారు. లోక కళ్యాణం కోసం ప్రతి నెల జరిగే చండీయాగం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు జరుపుకోవ డం విశేషమని, ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకునేందుకు దాతలు ముందు రావాలని విజ్ఞప్తి చేశారు. తొలుత మాతాజీని పూర్ణ కుంభంతో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, ఆలయ అర్చకులు సాయి రామకృ ష్ణసాంప్రదాయబద్ధంగా స్వాగ తం పలికారు. ఈ కార్యక్ర మంలో దమ్మాలపాటి శివాజీ, గొట్టుపర్తి నాగభూషణరావు, బండి శ్రీనివాస్, కేశ గాని నాగయ్య, మనోజ్ కుమార్, గుగ్గిళ్ళ రవి, రఘు కుమార్, నరసింహ, కోటగిరి రాము, డాక్టర్ పూజల శివకృష్ణ, అమిరిబోయిన తిరుపతయ్య, పి. నరసింహారావు, మహిళలు, భక్తులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిఎంకార్యాలయంలో పెన్షన్ అదాలత్ సమావేశం

**హాజరైన కమిషనర్స్ వంశీధర్ కుటుంబ, కనకమ్మ**

**సత్తుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

సత్తుపల్లి ఏరియాలోని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం లో సిఎంపిఫ్ త్రైపాక్షి క సమావేశము, పెన్షన్ అదాలత్ సమావేశం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఎం పీఎఫ్ కమీషనర్స్ వంశీధర్ కుటుంబ, శ్రీమతి కనకమ్మ , సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సిరికొండ వెంకటాచారి



పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి సీఎం పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి సులోచన, వెల్ఫేర్ అధికారులు రిటైర్ ఎంప్లాయిస్ పాల్గొని వారి సమస్యలనుతెలియజేశారు. వాటిని సీఎంపీఫ్ అధికారులు త్వరితిగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జీఎం బొల్లం శ్రీనివాస్ , ప్రాజెక్ట్ ఆఫీసర్ లు ఎన్విఆర్ ప్రహ్లద్, ఏఎల్ఎస్వి సునీల్ వర్మ , బి రాజేశ్వరరావు , పర్సనల్ మేనేజర్ యల్ తిరుపతి , సీనియర్ ప్రాజెక్ట్ అధికారి యం మురళి, వెల్ఫేర్ ఆఫీసర్స్ శ్రీమతి దార కావ్య, కె. శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ ఎస్ సుధాకర్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి.కోటేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మండపాల్లో కొలువైన గణనాథులు

**పూజల్లో పాల్గొన్న ఐడిసి చైర్మన్ మువ్వ**

**సత్తుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా మండల కేంద్రమైన సత్తుపల్లి తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వాకులు ఏర్పాటుచేసిన మండపాలలో గణనాథులు కొలువైనారు. సత్తుపల్లి లోని జవహర్ నగర్, ఎన్టీఆర్ నగర్ ,రాజీవ్ నగర్, హనుమాన్ నగర్, జె.వి.ఆర్ పార్క్, ఎదురుగా, సత్తుపల్లి కోదండ రామాలయంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో తదితర ప్రాంతాల్లో మండపాలలో గణనాథులు కొలువై ఉండగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వ విజయబాబు హాజరై ఆయా మండపాల లోప్రత్యేక పూజలు చేశారు.



మండలంలోని బేతుపల్లి, గంగారం, పాకలగూడెం, నారాయణపురం, రామ గోవిందాపురం, మేడి చెట్టు వారి పాలెం, కిష్టారం, తదితర గ్రామాల్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో గణనాథు లు కొలువై ఉండగా, ఇట్టి ప్రాంతాల్లో గణనాధుని ఐదు రోజులు, తొమ్మిది రోజులు, 11 రోజులు, పాటు పూజా కార్యక్రమాలునిర్వహించటానికి నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్నారు. ప్రతిరోజు మండపాల్లో గణనాధులకి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు తిలకించటానికి రాత్రుళ్ళునిర్వాహకులు జానపద నృత్యాలు సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు పూజా కార్యక్రమాల్లో బేతపల్లి సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) వార్డు కౌన్సిలర్ మట్ట ప్రసాద్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్ల పై ప్రభుత్వ ప్రభుత్వ దమనకాండ మానుకోవాలి

**మిల్లర్లపై అక్రమ కేసులు సరైనది కాదు**

**రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు**

**కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర రైస్ మిల్లర్ల మహా ధర్నా**

**ఖమ్మం సెప్టెంబర్ 15 , ప్రభాత వార్త:**

రైస్ మిల్లర్ల పై ప్రభుత్వ ప్రభుత్వ దమనకాండ మానుకోవాలి మిల్లర్లపై ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులు సరైనది కాదని, మిల్లర్లపై అధికారులు చేస్తున్న వేధింపులను మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయనిరాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం కలెక్టరేట్ ఎదుట మంగళవారం మహా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బొమ్మ రాజేశ్వరరావు మాట్లాడుతూ...నిబంధనలకు విరుద్ధంగా మిల్లర్లు నిర్వహిస్తున్నారని తనిఖీలు, విధిస్తున్న పెనాల్టీలను వేస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తనిఖీల పేరుతో వేధింపులు, బియ్యం సేకరణలో జాప్యం, బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం తదితర అంశాలను ప్రస్తావించారు. రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం పిలుపు మేరకు ఈ నెల 11వ తేదీ నుంచి నిరవధిక బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మన ఖమ్మం జిల్లా సంఘం ప్రతినిధులు ఖమ్మం కలెక్టర్



కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం మిల్లర్ల సమస్యలపై వాస్తవ పరిస్థితులను పరిశీలించి, సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపి తక్షణమే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. కేటాయింపులకు మించి ధాన్యం సరఫరాఖమ్మం జిల్లాలో 2023-26 ఖరీఫ్ టన్నెజీ ప్రకారం మిల్లర్లకు 2,40,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించాల్సి ఉండగా, 3,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అదనంగా కేటాయించి సరఫరా చేశారని సంఘం ప్రతినిధులు తెలిపారు. అందులో 1,08,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే బియ్యంగా మార్చినట్లు పేర్కొన్నారు. మిగిలిన ధాన్యంలో 80,000 మెట్రిక్ టన్నులను ఆరు నెలల అనంతరం భారత ఆహార సంస్థకు సరఫరా చేసేందుకు కేటాయించారని తెలిపారు. మిగిలిన ధాన్యానికి ఇప్పటికీ కేటాయింపులు లేకపోవడంతో మిల్లర్ల వద్దే నిల్వ ఉందని వివరించారు.ధాన్యం నాణ్యతలో వ్యత్యాసంతో నష్టంప్రభుత్వం సరఫరా చేసిన ధాన్యంలో 17 శాతం తేమతో పాటు ముక్కతాలు, ఇతర నాణ్యతా లోపాలు ఉన్నాయని తెలిపారు. అయితే భారత ఆహార సంస్థ, పౌరసరఫరాల సంస్థలకు 14 శాతం తేమతో కూడిన బియ్యాన్ని అందించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ధాన్యం, బియ్యం నాణ్యత ప్రమాణాల్లో వ్యత్యాసం కారణంగా మూడు శాతం మేర నష్టాన్ని మిల్లర్లే భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.గోదాముల కొరతతో బియ్యం పంపిణీ లో జాప్యం జరుగుతుందనిప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం అందుకున్న 15 రోజుల్లోగా బియ్యాన్ని సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీ, పౌరసరఫరాల సంస్థ, భారత ఆహార సంస్థ గోదాముల్లో నిల్వ సామర్థ్యం లేకపోవడంతో బియ్యం సేకరణలో నెలల తరబడి జాప్యం జరుగుతోందని ఇది అధికారుల నిర్లక్ష్యమని వారి నిర్లక్ష్యాన్ని మిల్లర్లపై ప్రతాపం చూపటం సరైన పద్ధతి కాదన్నారు. రవాణా వాహనాలకు అయ్యే అదనపు ఖర్చులను మిల్లర్లే భరించాల్సి వస్తోందని తెలిపారు. నాణ్యత ప్రమాణాల పేరుతో బియ్యాన్ని తిరస్కరించిన సందర్భాల్లో ఒక్కోసారి సుమారు రూ.10 వేల వరకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యలు ఖమ్మం జిల్లాకే పరిమితం కాకుండా ఉమ్మడి జిల్లాల్లోని మిల్లర్లు కూడా ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. మిల్లర్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రంకలెక్టర్కు సమర్పించిన వారిలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జవ్వాజి నగేష్, కోశాధికారి చల్లాది నగేష్,ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి రాంబాబు సత్య ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు జుగల్ కిషోర్ ఖండేల్వాల్, వై. శ్రీనివాస్రెడ్డి, కోశాధికారి పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# యూరియా కోసం రైతుల ఆందోళన

**పెనుబల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



యూరియా కోసం రైతులు ఆందోళనకు దిగారు. పెనుబల్లి మండల సహకార పరపతి సంఘం ఎదుట మంగళవారం పెనుబల్లి మండలానికి చెందిన రైతులు యూరియా సరఫరా నిలిపివేశారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్య యాప్ లో బుక్ చేసుకున్నా యూరియా ఇవ్వడం లేదని రైతులు వాపోయారు. యూరియా నిల్వలు అయిపోయాయని సిబ్బంది తెలపడంతో రైతులు సొసైటీ యూరియా గోడౌన్ వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు.

# కల్లూరులో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**వాడవాడలా గణనాథుడి మండపాలు..**

**ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు**

**కల్లూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**



వినాయక చవితి ఉత్సవాలు కల్లూరు మున్సిపాలిటీ తోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని వాడవాడలా ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. నవరాత్రి రోజులలో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకుంటున్నారు.పుల్లయ్య బంజర్ లో...కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గల పుల్లయ్య బంజర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి మంగళవారం జరిగిన పూజల్లో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బుర్రి శివ దంపతులు, బుర్రి శివాజీ దంపతులు, మంగళ వేణు దంపతులు పీటల మీద కూర్చుని పూజల్లో పాల్గొన్నారు.

# అసంబద్ధంగా ఉపాధ్యాయుల సర్దుబాట్లు

**కల్లూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

మండలంలో విద్యాశాఖ చేపట్టిన ఉపాధ్యాయుల సర్దుబాట్లు తీవ్ర అసంబద్ధంగా ఉన్నాయని,సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించి వెంటనే సరిచేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిశాల విజయ్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదినారాయణ స్వామి, అప్పారావు డిమాండ్ చేశారు. ఎంఇఒ పక్షపాతంగా వ్యవహరిస్తూ తమకు అనుకూలంగా ఉన్నవారిని సర్దుబాటు చేయలేదని, విద్యార్థుల కోణంలో సర్దుబాట్లు లేవని,రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులను బేఖాతరు చేశారని విమర్శించారు. విద్యాశాఖాధికారి ఇష్టారీతిన చేసిన సర్దుబాటులను రద్దు చేసి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సర్దుబాట్లు చేపట్టాలని, సర్దుబాట్లలో తప్పిదాలకు పాల్పడిన మండల విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిచో యంఇఒ కార్యాలయం ఎదుట ప్రత్యక్ష ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సర్దుబాట్లు విద్యార్థుల కోణంలో ఉండాలని, ఉపాధ్యాయుల కోణంలో ఉండరాదని వారు తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సర్దుబాట్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## ఏరియా ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ నూతన కమిటీ ఎన్నిక



**మణుగూరు, ప్రభావార్త, సెప్టెంబర్ 15:**

మణుగూరు ఏరియా ఏఐటీయూసీ కార్యాలయంలో సుదీప్త అధ్యక్షతన మైనింగ్ స్టాఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య మాట్లాడుతూ.. మైనింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యంతో చర్చించి ఖాళీలతో సంబంధం లేకుండా ప్రమోషన్లు కల్పించేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో టీబీజీకేఎస్ సాధించలేని అనారోగ్యంతో అన్‌ఫిట్ అయిన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు, 1978లోనే చార్జింగ్ అలవెన్స్ హక్కును సాధించిన చరిత్ర ఏఐటీయూసీదేనని అన్నారు.అనంతరం మణుగూరు ఏరియా మైనింగ్ స్టాఫ్ నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్బంగా మిర్యాల రంగయ్యను ఘనంగా సన్మానించారు.

నూతన కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా వై. రాంగోపాల్, సెక్రటరీగా బి. సురేందర్ రావు,జాయింట్ సెక్రటరీగా పి. అభిలాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఓ. గౌతమ్, ఎం. దుర్గావరప్రసాద్, స్కై. అఫ్రోజ్ హుస్సేన్,ట్రెజరర్ గా జి. సుదీప్త, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, కె. శ్రీనివాస్, స్కై. డౌలత్ అలీ, కావ్యశ్రీ, ఎస్. సతీష్ కుమార్, ఎం. క్రాంతి, సిహెచ్. క్రాంతిలను ఎన్నుకోవడం జరిగిందని మంగళవారం తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మల్లెల రామనరసయ్య, మేకల ఈశ్వరరావు ఇతర మైనింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే ఊరుకోం



**పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 15.**

తెలంగాణ నేలపై కమ్యూనిస్టుల పోరాట పటిమను,నాటి చారిత్రక వాస్తవాలను విస్మరిస్తే ఊరుకునేది లేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి హెచ్చరించారు.పేద ప్రజలకు అండగా నిలిచేది కేవలం కమ్యూనిస్టు పార్టీ జెండా మాత్రమేనని అయన అన్నారు. మండలంలో ఎన్నో గ్రామాలను ఏర్పాటు చేసిన ఘనత సిపిఐకే దక్కుతుందని గుర్తు చేశారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, అమరజీవి కామ్రేడ్ బందగీ పేరు మీదుగా వెలసిన ఈ బంధగిరినగరం ఏర్పాటు వెనుక నాటి కమ్యూనిస్టు నేతల విశేష కృషి ఉందని కొనియాడారు. బంధగిరినగరంలో మంగళవారం సిపిఐ మండల కార్యదర్శి తోగటి కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ చారిత్రక వాస్తవాలను విస్మరించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని ధ్వజమెత్తారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన మహోద్యమ నిజమైన చరిత్రను భావితరాలకు, యువతకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న పేదలకు ఎప్పుడూ అండగా నిలిచేది కమ్యూనిస్టు పార్టీ జెండా మాత్రమేనన్నారు. మండలంలో ఎన్నో గ్రామాలను ఏర్పాటు చేసిన ఘనత సీపీఐకి ఉందని, నేడు వేలాది మంది సంతోషంగా జీవించడానికి నాటి కమ్యూనిస్టుల పోరాటాలే ప్రధాన కారణమన్నారు, బందగీ అమరత్వానికి గుర్తుగా ఏర్పడిన ఈ బంధగిరినగరం గ్రామాన్ని స్థాపించడంలో పార్టీ సీనియర్ నేతలు విశేషంగా శ్రమించారని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు,అమరజీవి బందగీ పేరు మీదుగా వెలసిన బంధగిరినగరం ఏర్పాటులో అమరజీవి పోలీస్ కొండయ్య విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. నిజాం నవాబు రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వేలాది మంది రైతులు, కార్మికులు సాగించిన పోరాట పటిమను పుల్లారెడ్డి వివరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గడ్డం మనోహర చారి, పత్తిపాటి నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి కప్ప వెంకటేశ్వర్లు, తాంగేళ్లపల్లి వెంకన్న, సోంబోయిన చిన్న మల్లయ్య,పడిగ సడాలు,రమేష్,నూపా వెంకన్న,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మంగాపురం మేజర్ కు నీటి విడుదల చేయాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

మంగాపురం మేజర్ కు వెంటనే నీటిని విడుదల చేయాలని రైతులు ఆందోళన నిర్వహించారు. మంగళవారం రైతులు మేజర్ కాలువ లోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం లో ఇరిగేషన్ సీఈ వాసంతి కలిసి వారు వినతి ప్రతం ను అందించారు. ఈ సందర్భంగా చెరువుమాదారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ మంగాపురం తండా కాలువకు నీటి చుక్క రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 500 క్యూసెకుల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఇరిగేషన్ అధికారులు కనీసం కాలువ వైపు కూడ కన్నెత్తి చూడటం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు భూక్యా గోబ్రియా, నాగేశ్వరరావు, శంకర్ పాల్గొన్నారు.

## మండల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులుగా డేరంగుల



**కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామం లోని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఆఫీసులో అఖిల భారత సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ రాయల రమణయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో సంఘ మండల నూతన కమిటీని ఎన్నికచేశారు.మండల అధ్యక్షులుగా డేరంగుల తిరపయ్య,ఉపాధ్యక్షులుగా చల్లా వెంకన్న,గౌరవ అధ్యక్షులుగా శివరాత్రి మల్లయ్య,యూత్ అధ్య క్షులు చల్లా రమేష్,కార్యదర్శిగా తురక బిక్షం లు ఎన్నికయ్యారు.అదే విధంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాయల వీరన్న,దేవేండ్ల నాగేశ్వర రావు,బండి యల్లయ్య,చల్ల వీరన్న,చల్ల రాజు, రాయల రాఘవయ్య లు ఎన్నికయ్యారు.సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, చల్లా వీరన్న,రాయల అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:**




మణుగూరులో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో మంగళవారం డి.వి. ఫంక్షన్ హాల్‌లో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ దొబ్బల వెంకటప్పయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మణుగూరు సీఐ పాటి నాగబాబు హాజరై మాట్లాడారు. ప్రతి ఒక నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఈ సందర్బంగా వివిధ శాఖల్లో విశిష్ట సేవలందిస్తున్న బి. రమేష్ బాబు (డీఈ, ఇరిగేషన్), డి. ఉమామహేశ్వరరావు (ఏడీఈ, ఎలక్ట్రికల్), ఎం. లారెన్స్ (సబ్ ఇంజనీర్, ఎలక్ట్రికల్), అంజుమర బేగం (ఏడిఈ, బిటిపిఎస్), కేవీ కోటేశ్వరరావు (మణుగూరు మున్సిపాలిటీ)లను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కత్తి రాము, ట్రెజరర్ ఎం. యాదగిరి, మగువ క్లబ్ అధ్యక్షురాలు వన్నం నాగదేవి, ట్రెజరర్ ఎం. లక్ష్మి, లయన్స్ గాజుల రమేష్ కుమార్, గంటా రమేష్, కముజు చంద్రమోహన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, గాజుల పూర్ణచంద్రరావు, అడబాల నాగేశ్వరరావు, కుడితిపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఒక్క ఓటు కూడ మిస్ కావద్దు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

ఒక్క ఓటు కూడ మిస్ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి తహసీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు సర్ హియరింగ్ పై ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాలలో వివిధ అంశాలలో తప్పులను సరిదిద్దేందుకు మొత్తం 2014 మంది మందికి నోటీసులు జారీ చేశారు. వారి కోసం ప్రత్యేక అధికారులు హియరింగ్ నిర్వహించారు. వారిలో 1.071 మంది డాక్యూమెంట్ ను అందించారు. ఇంకా 954 మంది డాక్యూమెంట్స్ ఇవ్వాల్సి ఉంది. వీరికి మరో మారు సమాచారం ను అందించి వెంటనే అవసరమైన డాక్యూమెంట్స్ ఇవ్వాలని నోటీసులు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏ ఒక్కరి ఓటు కూడ తొలిగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డాక్యూమెంట్స్ ఇవ్వని ఓటర్లు వెంటనే పత్రాలు అందించి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం. శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు, అధికారులు సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

తెలంగాణ విమోచన దినోత్సవంను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజేపీ జిల్లా నాయకులు అనంతు ఉపేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. బిజెపీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్ కు వారు వినతిపత్రం ను అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్వాతంత్ర సమరయోధుల సంఘం అధ్యక్షుడు ఉన్నం వెంకయ్యకు వారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన వెంకటేశ్వర్లును కూడా వారు సన్మానించారు. ఈ సందర్భంగా అనంత ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం యెక్క విశిష్టత ను ప్రజలకు వివరించాలని సూచించారు. స్వాతంత్ర సరమయోధులను గౌరవించుకోవాలన్నారు. విమోచన దినోత్సవం ను ప్రతీ గ్రామంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్. ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు పురాణం దివాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, ఏపూరి సత్యనారాయణ, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# చింతల చెరువు కబ్జా.. సెక్రెటరీ ఒంటరి పోరాటం!

**నోటీసులు ఇచ్చినా ఆగని నిర్మాణం..**
**సంబంధిత శాఖల మౌనం**
**'నేను ఒక్కడినే ఏం చేయగలను?' అంటూ పంచాయతీ కార్యదర్శి ఆవేదన**
**చెరువు కడుపులో భారీ కాంక్రీట్ నిర్మాణంపై కలెక్టర్ జోక్యానికి డిమాండ్**
**1/70 పరిధిలో నిర్మాణానికి ఎవరు అనుమతులిచ్చారు..?**
**అనుమతుల్లేని నిర్మాణాలపై హైకోర్టు కొరడా**
**బఫర్‌జోన్‌లోనూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే సీజ్ చేయాల్సిందే**

కొత్తగూడెం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:
చెరువుల ఆక్రమణలను అరికడతామని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగూడెం పరిధిలోని విద్యానగర్‌లో చింతల చెరువును ఆనుకుని కొనసాగుతున్న భారీ కాంక్రీట్ నిర్మాణం ఇందుకు నిదర్శనంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణంపై పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడంతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా.. సంబంధిత శాఖల నుంచి సమన్వయ స్పందన లేకపోవడంతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వారు అంటున్నారు.

ఇటీవల 'చెరువు కడుపులో కాంక్రీట్ సామ్రాజ్యం' శీర్షికన 'వార్త'లో కథనం ప్రచురితమైనప్పటికీ ఇప్పటి వరకు ఇరిగేషన్, రెవెన్యూ, గిరిజన సంక్షేమ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో స్పందించలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌కు సంబంధించి నిబంధనలకు లోబడి ఉందా? లేదా? అనే అంశంపై సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

### 'నేను ఒక్కడినే ఏం చేయగలను?'

నిర్మాణాన్ని అడ్డుకునేందుకు నోటీసులు ఇచ్చామని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నప్పటికీ, ఇతర శాఖల అధికారులు సహకరించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. "నోటీసులు ఇచ్చాను.. ఫిర్యాదు చేశాను.. కానీ నేను ఒక్కడినే అయ్యాను. నాకు తోడుగా ఏ శాఖ అధికారి రావడం లేదు" అంటూ ఆయన వాపోయినట్లు సమాచారం. పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్, గిరిజన చట్టాలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో స్పందిస్తే నిర్మాణాన్ని పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వెంటనే నిలిపివేసే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. ఒక అధికారి వచ్చి నిర్మాణదారులను ప్రశ్నించినా పనులు నిలిచే పరిస్థితి ఉంటుందని, కానీ అధికారులు ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.

### గ్రౌండ్‌ఫ్లోర్‌లోకి నీరు.. అయినా నిర్మాణం?

చెరువుకు ఆనుకుని నిర్మిస్తున్న భారీ కాంప్లెక్స్ గ్రౌండ్‌ఫ్లోర్‌లో వర్షాలు, చెరువు నీటి ప్రభావంతో నీరు నిలిచే పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి ప్రాంతంలో నిర్మాణానికి అనుమతులు ఎలా వచ్చాయి? ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దులు ఎక్కడ ఉన్నాయి? సంబంధిత శాఖలు స్థల పరిశీలన చేశాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పంచాయతీ కార్యదర్శి నోటీసులు ఇస్తున్నప్పటికీ వాటిని




పట్టించుకోకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పత్రికల్లో వరుసగా కథనాలు వచ్చినా నిర్మాణ పనులు ఆగకపోవడం అధికార యంత్రాంగం తీరుపై అనుమానాలకు తావిస్తోందని వారు అంటున్నారు.

### రాజకీయ అండ ఉందా?

ఇంతటి భారీ నిర్మాణం జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడానికి కొందరు రాజకీయ నాయకుల అండదండలే కారణమనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, భూ హక్కులు, చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దులు, గిరిజన భూముల నిబంధనలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిగితే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్థానికులు చెబుతున్నారు.

### కలెక్టర్ జోక్యం తప్పనిసరి...

ఒకవైపు చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతుండగా.. మరోవైపు జిల్లా కేంద్రానికి సమీపంలోనే చెరువును ఆనుకుని భారీ నిర్మాణం జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ కార్యదర్శి స్థాయిలో నోటీసులు ఇచ్చినా నిర్మాణం ఆగకపోతే.. ఇక జిల్లా యంత్రాంగం స్పందించాల్సిన సమయం వచ్చిందని స్థానికులు అంటున్నారు.

జిల్లా కలెక్టర్ వెంటనే ఈ వ్యవహారంపై దృష్టి సారించి ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ, పోలీస్ శాఖల అధికారులతో సంయుక్తంగా స్థల పరిశీలన చేయించి, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, చెరువు హద్దులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంశాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే పనులను తక్షణమే నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. చెరువును కాపాడాల్సిన అధికారులు మౌనంగా ఉంటే.. నోటీసులు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి ఒంటరి పోరాటం చేయాల్సిందేనా? అనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది.

### 1/70 పరిధిలో నిర్మాణానికి అనుమతులెవరిచ్చారు?

చింతల చెరువు సమీపంలో కొనసాగుతున్న భారీ భవన నిర్మాణంపై ఇప్పుడు 'అనుమతులు ఎవరిచ్చారు?' అనే ప్రశ్నలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలో, చెరువును ఆనుకుని ఉన్న ఈ నిర్మాణ ప్రాంతం 1/70 చట్టం పరిధిలోకి వస్తుందనే నేపథ్యంలో అనుమతులు, భూ హక్కులు, నిర్మాణ నిబంధనలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

భవన నిర్మాణానికి సంబంధించి అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఉంటే ఏ శాఖ అధికారులు వాటిని మంజూరు చేశారు? 1/70 చట్టం పరిధిలో నిర్మాణానికి అనుమతి ఇచ్చే అధికారం ఎవరిది? చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ నిబంధనలు పాటించారా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. మరోవైపు నిర్మాణంపై పంచాయతీ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతుండటం ఎలా సాధ్యమవుతోంది? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారా? లేక నిర్మాణం వెనుక ఎవరి అండదండలు ఉన్నాయనే అనుమానాలకు తావిస్తున్నారా? అనే చర్చ స్థానికంగా సాగుతోంది.

### అనుమతుల్లేని నిర్మాణాలపై హైకోర్టు కొరడా

అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే భవన నిర్మాణాలపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. హైదరాబాద్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. అనుమతులు లేని నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రత్యేకించి బఫర్‌జోన్, ఇతర నిషేధిత ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పనులను నిలిపివేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవడంలో అధికారులు నిరక్ష ్యం వహించరాదని పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఆదేశాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా జిల్లా కేంద్రానికి సమీపంలో బఫర్‌జోన్, చెరువులను ఆనుకుని కొనసాగుతున్న నిర్మాణాలపై అధికారుల దృష్టి పడే అవకాశం ఉంది. చింతల చెరువు సమీపంలో కొనసాగుతున్న భారీ నిర్మాణంపై ఇప్పటికే పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో.. హైకోర్టు ఆదేశాల మేరకు సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది.

---

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన అబ్దుల్ నుమాన్‌కు ఘన సన్మానం

పాల్వంచ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో భాగస్వామిగా నిలిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ ప్రాంతానికి గుర్తింపు తీసుకొచ్చిన అబ్దుల్ నుమాన్‌ను కొత్తగూడెంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లో ఈ ఏడాది ఏప్రిల్ 26న నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే ప్రదర్శనలో 1,212 మంది కరాటే క్రీడాకారులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పగా, అందులో అబ్దుల్ నుమాన్ కూడా భాగస్వామిగా నిలిచి ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ చేతుల మీదుగా అబ్దుల్ నుమాన్‌కు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో



లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ, పలువురు కార్పొరేటర్లు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు చిన్న వయసులోనే గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించడం అభినందనీయమని కొనియాడారు. అబ్దుల్ నుమాన్ సాధించిన విజయం తెలంగాణ రాష్ట్రంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. అబ్దుల్ నుమాన్ తల్లిదండ్రులు అబ్దుల్ రెహమాన్, ఆయేషా ఫిర్దోస్ తమ కుమారుడికి అందిన ఈ గౌరవంపై ఆనందం వ్యక్తం చేశారు. అలాగే నవోదయ కరాటే ఇన్‌స్టిట్యూట్, పాల్వంచకు చెందిన కరాటే మాస్టర్ రాంబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి శిక్షణ, మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాభిమానులు పాల్గొని అబ్దుల్ నుమాన్‌ను అభినందించారు.

# వాడవాడలా కొలువుదీరిన విఘ్నేశ్వరుడు.. ఘనంగా గణేష్ ఉత్సవాలు.

**ఏన్కూరు,సెప్టెంబర్ 15, ప్రభాత వార్త**

:విఘ్నేశ్వరాయ వరదదాయ సుప్రియాయ..లంబోదరాయ సకలాయ జగద్ధితాయ..నాగానే నాయ..శృతి యజ్ఞ విభూషితాయ..గౌరీ సుతాయ గణనాథ నమోనమస్తే..అంటూ భక్తులు గణనాథుని పూజిస్తున్నారు.విఘ్నాలను తొ లగించి విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలు ఏన్కూరు మండలంలో ఘనంగా కొనసాగుతు న్నాయి.గణపతి నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో వాడవాడలా వినాయక విగ్రహాల ను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీంతో మండలంలోని గ్రామాలన్నీ గణనాథుడి నామ స్మరణతో మార్మోగుతున్నాయి.ముందుగా గణనాథులను గ్రామ సమీపంలో ఉన్న దేవాలయాల వద్ద నుంచి వినా యక మండపాల వద్దకు ప్రత్యేక వాహనంలో మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ప్రత్యేక అలంకరణలతో మండపాలు:మండలంలోని గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆకర్షణగా వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. పచ్చతోరణాలు..రంగురంగుల విద్యుత్ దీపాలతో మండపాలను అలంకరించి నిత్యం ఉదయం.. సాయంత్రం పూ జా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. పూజారుల ఆధ్వర్యంలో గణనాథుడికి అభిషేకాలు..అర్చనలు..హారతులు ని ర్వహిస్తు న్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో మండపాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చే స్తున్నారు.21 రకాల పత్రాలతో



పూజలు:గణనాథుడికి ప్రీతిపాత్రమైన 21 రకాల పత్రాలతో భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. మారేడు.. బృహతి.. మాచీ..గ రిక..ఉమ్మెత్త.. రేగు.. ఉత్తరేణి.. తులసి.. మామిడి..గన్నేరు.. విష్ణుక్రాంత..దానిమ్మ..దేవదారు..మరువం.. వావిలాకు.. జాజి..దేవకాంచనం.. జమ్మి..రావి.. తెల్లమద్ది..జిల్లేడు పత్రులతో స్వామివారికి దంపతులు పీట్ల మీద కూర్చొని ప్రత్యే కంగా పూజలు చేస్తున్నారు.ఇళ్లలోనూ మట్టి గణప య్యలు :మండపాల వద్దే కాకుండా పలువురు భక్తులు తమ ఇళ్లలో మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పూజ లు నిర్వహిస్తున్నారు.

స్వామివారికి ఇష్టమైన చక్కెర పొంగలి.. లడ్డూలు..ఉండ్రాళ్లు..శనగ గుగ్గిళ్లు..పులిహోర తదిత ర నైవేద్యాలను సమర్పించి అనంతరం భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి:రాత్రివేళల్లో పలు వినాయక మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు..భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు.చి న్నారులు..యువత ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.ప్రతిభ కనబరిచిన వారికి ఉత్సవ కమిటీ సభ్యు లు బహుమతులు అందజేస్తున్నారు.దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.పోటీపడుతున్న వినాయక మండపాలు:ఏన్కూరు..రేపల్లెవాడ..నాచారం..త వాతక్కలింగన్నపేట..రాయమాదారం..తిమ్మారావుపేట..జన్నారం.. కేసుపల్లి.. ఆరికాయల పాడు..బురద రాఘవపురం.. నూకలంపాడు..శ్రీరామగిరి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు..మండపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలను నిర్వహిస్తూ గణనాథుడి ఆశీస్సులు పొందుతున్నారు.భక్తులతో కిటకిట:ప్రతిరోజూ ఉదయం..సాయంత్రం నిర్వహించే పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. మహిళలు..యువకులు..చిన్నారులు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొంటున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ప లు మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత భ క్తిశ్రద్ధలతో గణనాథుడిని కొలిస్తే సర్వదోషాలు తొలగిపోయి సుఖసంతోషాలు కలుగుతాయనే విశ్వాసంతో భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.మండలవ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా..భక్తిశ్రద్ధలతో కొనసాగుతుండటం తో పలు గ్రామాలు పండుగ శోభను సంతరించుకున్నాయి.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటన లు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీ సభ్యులు..గ్రామ పెద్దలు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

# టేకుల తండా పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



**కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, టై,బెల్ట్ లను మంగళవారం పంపిణీ చేశారు. పంపిణీ చేయడం జరిగినది. సర్పంచ్ జరపల రెడ్డి చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు యూనిఫామ్ వేసుకోవడం ద్వారా ధనిక,పేద జాతీయ, మతం లాంటి విభేదాలు లేకుండా అందరూ సమానమే అని భావించి అందరూ చదవాలి అందరూ ఎదగాలని కోరారు.టై,బెల్టు లను ఉపాధ్యాయులు సపావట్ కిషన్ తయారు చేయించ డం జరిగింది.ఈ కార్యక్రమం లో హెచ్ఎం టి.వీరన్న,ఎం రాజా నాయక్, పంచాయతీ కార్యదర్శి విజయ్,గ్రామ దీపిక ఎస్.ప్రమీల,మోనిక, విద్యార్థుల తల్లిదండ్రులు అశోక్,మహేష్,సోనియా, భద్రు తదితరులు పాల్గొన్నా రు.

# వినాయక మండపంలో ప్రత్యేక పూజలు



**కారేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

సింగరేణి మండల పరిధిలోని రామకృష్ణాపురంలో మంగళవారం వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు సందర్శించి, వినాయకుడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిట్టల మధు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గుడిపూడితిరుమల రావు మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రామకృష్ణాపురం గ్రామ ప్రజలతో పాటు సింగరేణి మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి–సమృద్ధితో జీవించాలని ఆకాంక్షించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వారికొర్ల వీరభద్రం, షేక్ హాజిమియా, పొట్లకాయల మహేష్, సామినేని తిరుపతి రావు, పిట్టల మధు, అడప వెంకటేశ్వర్లు, సంతోష్, సురేష్, చిన్న వెంకన్న, సాయికుమార్, కళ్యాణ్, కార్తీక్, చింతకాయల రామకృష్ణ, వాసు రమేష్, అప్పారావు పాల్గొన్నారు.

# కరువు పరిస్థితుల నుండి రైతును కాపాడాలి

**కారేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

ఎల్ నినో ప్రభావం మూలంగా వచ్చిన కరువు పరిస్థితులతో రైతు సాగుకు సాగటం లేదని కురువు నుండి రైతును ఆదుకోవటానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. రైతు సంఘం మండలకమిటీ సమావేశం మంగళవారం మండల అధ్యక్షులు ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ తీవ్ర నీటి ఎద్దటితో చెరువునిండక పోవటంతో పోలాలు బీడు వారాయన్నారు. కరువు పరిస్థితులలో రైతలనుఆదుకోవల్సిన బాధ్యత ప్రభుత్వమైనే ఉందన్నారు. ప్రస్తుత శాసన సభ సమావేశాలలో కరువు పరిస్థితులపై చర్చించి. ఎకరాకు రూ.20 వేల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి, కామేపల్లి మండలాల రైతులు వర్షాధార చెరువులే తప్ప ఎలాంటి సాగు వనరులులేవన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఇస్తామని పాలకులు ఊరిస్తున్నారు తప్ప నీళ్లరప్పించటానికి నిధులు కెటాయింపులు జరపటం లేదన్నారు. చిత్తశుద్ది ఉంటే వెంటనే నిధులు కెటాయించి సింగరేణి, కామేపల్లి మండలాల సాగు నీటి సమస్యనుతీర్చాలన్నారు. ఏజన్సీ మండలాలలో గిరిజన,గిరిజనేతపేద రైతులు భూములున్నా పట్టాలుకాని వారు 30శాతం మంది ఉన్నారన్నారు. వీరికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సాయం అందకపోగా ఎరువులు తెచ్చుకోవటానికి కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూరియా, ఇతర ఎరువులకోసం సుబాబుల్, జామాయిల్ వేసినరైతులను బ్రతిమిలాడుకోవల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎరువుల యాఫ్ తో రైతులను ఇబ్బందులకు గురి చేయటమే తప్ప ప్రభుత్వానికి ఆదనంగావచ్చిన ప్రయోజనం ఏమిటో అర్ధం కావటం లేదన్నారు. సింగరేణి మండంలో రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం, మాణిక్యారం, కోమట్లగూడెం, ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామాలలో పేద రైతుల భూములు నిషేధిత జాబితాలో చోటుచేసుకొని ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిషేధిత జాబితా భూములున్నరైతులకు బ్యాంకు రుణాల దగ్గర నుండి అవసరానికి అమ్మటానికి వీలు లేని పరిస్థితి ఉందన్నారు. చట్ట సభలలో నిషేధిత భూములపై ఆరోపణలు, ప్రత్యారోపణలు తప్ప ప్రజల సమస్యలపై చర్చించే తీరిక లేకుండా పోయిందన్నారు. రైతాంగ సమస్యలపై దశలవారి ఉద్యమాలు నిర్వహించనున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలోరైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి కృష్ణ, ఇంజం నాగభూషణం, మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు పాపినేని నాగేశ్వరరావు, కరపటి సీతారాములు, ఎస్.కె.సైదులు, పిప్పాల కృష్ణ, బారు నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న పల్లెటూరి అందాలు

**..ఏన్కూరు, సెప్టెంబర్ 15,,ప్రభాతవార్త**

:కనుమరుగవుతున్న పల్లెటూరి అందాలు అనేది..నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన..చర్చిం చాల్సిన ఒక ముఖ్యమైన అంశం.ఒకప్పుడు పచ్చని పొలాలు..ఆత్మీయ పలకరింపులు..పక్షుల కిలకల రావాలతో కళకళలాడిన పల్లెలు నేడు పట్టణీకరణ..ఆధునికత జోరులో తమ సహజత్వాన్ని కోల్పోతున్నాయి.పచ్చని పైరు.. చల్లని గాలి..నిశ్శబ్దమైన వాతావరణం..తెల్లవారుజామున వినిపించే కోయిల కుహూకుహూలు..చెట్ల కొమ్మలపై వాలే రంగురంగుల పక్షులు..పంట పొలాల మధ్య నుంచి వీచే పిల్లగాలి..ఇదే మన పల్లెటూరు..ఒకప్పుడు గ్రామీణ జీ వనానికి ప్రకృతి అందాలు విడదీయరాని భాగంగా ఉండేవి.కానీ కాలం మారుతున్న కొద్దీ ఆఅందాలు ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయి.పచ్చని పొలాల స్థానంలో కాంక్రీట్ జంగిల్..ఒకప్పుడు గ్రామాల చుట్టూ ఎటుచూసినా పచ్చని పంట పొలాలే కనిపించేవి.వరి..పత్తి..మిరప..మొక్కజొన్న..తది తర పంటలతో పొలాలు కళకళలాడేవి.ఉదయాన్నే పొలాల వైపు వెళ్లే రైతులు..పంటల మధ్య నుంచి వినిపించే పక్షుల కిలకిలారావాలు..సాయంత్రం వేళ పొలాల గట్లపై కూర్చొని మాట్లాడుకునే గ్రామీణులు..ఇవన్నీ పల్లె జీవనానికి ప్రత్యేక అందాన్ని తెచ్చేవి..అయితే నేడు పెరుగుతున్న జనాభా..రహదారుల విస్తరణ..నిర్మాణాలు..చెట్ల నరికి వే తతో పల్లెల రూపురేఖలు మారిపోతున్నాయి.కనుమరుగవుతున్న చెట్లు..తగ్గుతున్న పక్షుల సందడి..గ్రామాల్లో ఒకప్పుడు ప్రతి ఇంటి ముందు..రహదారి వెంట..చెరువుల గట్లపై పెద్ద పెద్ద చెట్లు కనిపించేవి.వేప..రావి.. మర్రి..చింత..మామిడి..వంటి వృక్షాలు పల్లెకు నీడతో పాటు ఆహ్లాదాన్ని అందించేవి.ఆ చెట్లపై పక్షుల గూళ్లు..ఉద యాన్నే వాటి కిలకిలారావాలు గ్రామానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చేవి.ఇప్పుడు చెట్ల సంఖ్య తగ్గిపోవడంతో పక్షుల సందడి కూడా క్రమంగా తగ్గుతోంది.సెల్‌ఫోన్‌లు..టీవీల ప్రపంచంలో మునిగిపోతున్న నేటి తరం..ప్రకృతితో మమేక మయ్యే అవకాశాన్ని కూడా కోల్పోతోంది.కోయిల కూత..పల్లె జ్ఞాపకమే..!వేసవి కాలం వచ్చిందంటే కోయిల కుహూకుహూలతో పల్లెలు మారుమోగేవి.వర్షాకాలంలో కప్పల బెకబెకలు..పంట పొలాల్లో పక్షుల సందడి..చెట్ల ఆకుల మధ్య నుంచి వీచే గాలి శబ్దం..ఇవన్నీ పల్లె ప్రకృతికి సంగీతంలా ఉండేవి.ఇ ప్పుడు అలాంటి దృశ్యాలు అరుదుగా కనిపిస్తున్నాయి.నాటి పల్లె అందాలు నేటి తరానికి కేవలం కథలుగా..జ్ఞాప కాలుగా మిగిలిపోతున్నాయి.పల్లె అందాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే..అభివృద్ధి అవసరమే..కానీ అభివృద్ధి పేరుతో ప్రకృతిని పూర్తిగా దూరం చేసుకోవడం మాత్రం భవిష్యత్ తరాలకు న ష్టం కలిగిస్తుంది.గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం.. ఉన్న చెట్లను సంరక్షించడం..చెరువులు..కుంటలను కా పాడుకోవడం..పక్షులకు ఆవాసాలు కల్పించడం ద్వారా పల్లెప్రకృతి అందాలను కొంతవరకు తిరిగి తీసుకురావచ్చు. పచ్చని పైర్లు..చల్లని గాలులు..కోయిల కూతలు.. పక్షుల కిలకిలారావాలతో కళకళలాడే పల్లెను మనమే కాపాడుకో వాలి.లేకపోతే రేపటి తరానికి "పల్లెటూరు అందాలు"అనేవి కేవలం పాత ఫోటోల్లోనే కనిపించే జ్ఞాపకాలుగా మిగిలి పోవచ్చు..పల్లె అంటే కేవలం మట్టి రోడ్లు..పంట పొలాలు..మట్టి ఇళ్లు మాత్రమే కాదు..మనిషికి ప్రకృతిలో ఉన్న అనుబంధానికి ప్రతిరూపం.పచ్చని పైర్ల మధ్య వీచే చల్లని గాలి..చెట్ల కొమ్మల్లో పక్షుల కిలకిల రాగాలు..తెల్లవారు జా మున వినిపించే కోయిల కోతలు..ఇవన్నీ మన పల్లె సంస్కృతిలో భాగమే..అభివృద్ధి పేరుతో ప్రకృతిని కోల్పోతే మ నం కోల్పోయేది కేవలం చెట్లను..పక్షులను మాత్రమే కాదు..మన బాల్య జ్ఞాపకాలను..మన పల్లె జీవన సౌందర్యా న్ని కూడా..రేపటి తరానికి కాంక్రీట్ భవనాలు మాత్రమే కాదు..పచ్చని పల్లెను కూడా అందిద్దాం..పక్షుల కిలకిలా రా వాలు వినిపించే పల్లెను..చల్లని గాలి పలకరించే పల్లెను..ప్రకృతి ఒడిలో సేదతీరే పల్లెను కాపాడుకుందాం..పల్లె అందాలు కనుమరుగయ్యే లోపు..వాటిని కాపాడే బాధ్యత మనందరిదీ..ఎందుకంటే..పల్లెను కాపాడితేనే ప్రకృతి ని కాపాడినట్లు అవుతుంది..ప్రకృతిని కాపాడితేనే..మన భవిష్యత్తును కాపాడినట్లు అవుతుంది.

# హమారా ప్రసాద్ ను అరెస్ట్ చేసి, రాజద్రోహం కేసు నమోదు చేయాలి

## హమారా ప్రసాద్ ను రాష్ట్ర బహిష్కరణ చేయాలి

## కండ్లకు గంతలు కట్టుకొని, ప్లకార్డులతో జేబీపీ నిరసన

## జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అంబేద్కర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఖికల్పిత నాయకుడుఖి అనే పేరుతో పుస్తకం రాస్తున్న హమారా ప్రసాద్ ను తక్షణమే అరెస్ట్ చేసి రాజద్రోహం కేసు నమోదు చేసి సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కండ్లకు గంతలు కట్టుకొని ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ, గత కొంతకాలంగా అంబేద్కర్ గారిపై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాదులు వెనుక ఉండి హమారా ప్రసాద్ తో అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 18వ తేదీన విడుదల చేస్తానని ప్రకటించిన ఖికల్పిత నాయకుడుఖి పుస్తకాన్ని ఆవిష్కరించకుండా చూడాల్సిన బాధ్యత అన్ని పార్టీలపై ఉందన్నారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం ద్వారా పదవుల్లో ఉన్న తెలంగాణ అసెంబ్లీకి సంబంధించిన ఒక్క ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కూడా ఈ అంశంపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. అంబేద్కర్



గారు రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని, కాబట్టే ఈరోజు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారని, మీ నాయకుడు రాహుల్ గాంధీ దేశమంతా రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతుంటే రాష్ట్రంలో మాత్రం హమారా ప్రసాద్ అంబేద్కర్ ను విమర్శిస్తుంటే చర్యలు తీసుకోకపోవడంలోని ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కాబట్టి రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి గారు ఈ నెల 18న జరిగే పుస్తక ఆవిష్కరణను నిలువరించాలని, లేదంటే తర్వాత జరిగే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. అంబేద్కర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాద్ ను అరెస్ట్ చేసి, రాజద్రోహం కేసు నమోదు చేసి, రాష్ట్ర బహిష్కరణ చేసి రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, మున్నా, కిరణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసింది

## - కోల్ ఇండియా తరహాలో అన్ని సంఘాలకు సమాన అవకాశం కల్పించాలి

## తదుపరి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలి:

## సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్

**కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:** సింగరేణి కాలరీస్ లో గుర్తింపు పొందిన మరియు ప్రాతినిధ్య సంఘం కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో, తదుపరి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించే వరకు ఉమ్మడి ద్వైపాక్షి క కార్మిక సంఘాల కమిటీలో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని కార్మిక సంఘాలకు కోల్ ఇండియా తరహాలో సమాన అవకాశాలు, సమాన హోదా కల్పించాలని పి మాధవ నాయక్, కార్యదర్శి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈరోజు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వారికి, సిబ్బంది విభాగం జనరల్ మేనేజర్ ద్వారా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రతినిధులు అధికారికంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ, గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసిన తరువాత కూడా ఏదైనా ఒక సంఘానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సముచితం కాదన్నారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంలో అన్ని సంఘాలకు సమాన అవకాశాలు కల్పించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా ఉంటుందని పేర్కొన్నారు. కోల్ ఇండియాలో అనుసరిస్తున్న విధానాన్ని సింగరేణిలో కూడా అమలు చేసి,



గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు అన్ని ప్రాతినిధ్య సంఘాలను అధికారిక సమావేశాలు, చర్చలు, భద్రత, సంక్షేమం, విశ్రాంత ఉద్యోగుల వైద్య సదుపాయం మరియు కార్మిక సంక్షేమానికి సంబంధించిన ఇతర సమావేశాలకు సమానంగా ఆహ్వానించాలని ఆయన కోరారు."గుర్తింపు సంఘం పదవీకాలం ముగిసిన తరువాత కార్మికుల సమస్యలపై మాట్లాడే హక్కు ఒక్క సంఘానికే పరిమితం కాకూడదు. ప్రతి సంఘానికీ కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం వద్ద సమాన అవకాశం ఉండాలి. గతంలో కూడా ఎన్నికలు జరిగే వరకు ఇటువంటి విధానాన్ని అనుసరించినందున, అదే ప్రజాస్వామ్య పద్ధతిని వెంటనే అమలు చేయాలి" అని పి. మాధవ నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి. మాధవ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జి.వి. కృష్ణారెడ్డి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి.ఎస్. పవన్ కుమార్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు బి. రామ్ సింగ్, మరియు కార్పొరేట్ యూనియన్ నాయకులు అశోక్ కుమార్, బాలకృష్ణ, ఠాగూర్, విద్యానాథ్, లవయ్య, ఫణీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతిని పురస్కరించుకుని కేటీపీఎస్ 5, 6 దశల తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకుని ఇంజనీర్లు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కేటీపీఎస్ 5, 6 దశలను జెన్కోలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్లు సత్యనారాయణ,



కృష్ణ, ధర్మారావు, వెంకటేశ్వర్లు, సతీష్, ఎస్‌పీఎఫ్ఆర్ఐ రాజ్‌కుమార్‌తో పాటు డివిజనల్ ఇంజనీర్లు, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు. అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, నాయకులు కళాధర్, శ్రీనివాసరావు, రాజబాబు, ప్రదీప్, దివాకర్, కృష్ణ, శ్రావణ్‌కుమార్, పావని, అఖిల్, శ్రీపాల్, భాగ్యరాజ్, వాహిని, నిషిత పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాల వెనుక కనిపించని గిరిజన కూలీల శ్రమ

## గ్రామాల నుంచి పట్టణాలకు పూజా సామగ్రి మోస్తున్న వారి కష్టాలే పండుగకు నిజమైన బలం

**పాల్వంచసెప్టెంబర్ 15,ప్రభాత వార్త:**



భారతదేశంలో విఘ్నేశ్వరుడిగా, ప్రథమ పూజలు అందుకునే దేవుడిగా శ్రీ గణేశుడిని కోట్లాది మంది భక్తులు అత్యంత వైభవంగా ఆరాధిస్తారు. ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా గ్రామాలు, పట్టణాలు, నగరాలు అన్న తేడా లేకుండా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. అయితే ఈ వైభవమైన వేడుకల వెనుక ఎన్నో కనిపించని చేతుల శ్రమ దాగి ఉంటుంది. అడవులకు ఆనుకుని ఉన్న గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలు వెదురు, ఆకులు, పూలు, పూజా సామగ్రి, మండపాల నిర్మాణానికి అవసరమైన వస్తువులు, ఇతర సంప్రదాయ సామగ్రిని సేకరించి పట్టణాలకు తీసుకువస్తారు. వారి శ్రమ వల్లే పూజా ఏర్పాట్లు సమయానికి పూర్తవుతాయి. అయినప్పటికీ వారి కష్టం చాలా సందర్భాల్లో గుర్తింపుకు నోచుకోదు. పండుగ అనేది ప్రతి ఒక్కరికీ ఒకే విధంగా ఉండదు. ఆర్థిక పరిస్థితులను బట్టి పేదవారు తమ ఇంట్లో వేడుకలను ఆలస్యంగా జరుపుకోవాల్సి రావచ్చు లేదా సాధారణంగా నిర్వహించుకోవచ్చు. అయితే దేవుడిపై వారి భక్తి, ప్రేమ, సంప్రదాయాలపై ఉన్న విశ్వాసం మాత్రం ఏమాత్రం తగ్గదు. పట్టణాల్లో జరిగే గణేశ్ ఉత్సవాల విజయానికి గిరిజనులు, గ్రామీణ కూలీలు అందించే పూజా సామగ్రి కీలకమైనది. వారు తమ శ్రమను అర్పించకపోతే అనేక ప్రాంతాల్లో ఉత్సవాల నిర్వహణ సజావుగా సాగడం కష్టమే. అందుకే పండుగలో కనిపించే అలంకరణలతో పాటు, వాటి వెనుక ఉన్న కష్టజీవుల శ్రమను కూడా సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది. గణేశ్ ఉత్సవాలు కేవలం భక్తికి మాత్రమే ప్రతీక కాదు. గ్రామీణ, గిరిజన శ్రమ, సంప్రదాయం, ప్రకృతితో మనిషి అనుబంధానికి కూడా ప్రతిబింబం. ఈ పండుగ సందర్భంగా దేవుడిని ఆరాధించడంతో పాటు, ఆ పండుగను సాధ్యం చేసే కూలీలకు గౌరవం, న్యాయమైన పారితోషికం, ఆదరణ ఇవ్వడం కూడా సమాజ బాధ్యతే.

# గ్యాస్ సరఫరాలో జాప్యం..

## అక్రమాలపై విచారణ జరపాలి

## రుద్రాంపుర్ డిస్ట్రిబ్యూటర్‌పై సీపీఐ ఫిర్యాదు

**దురుద్రంపూర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** రుద్రాంపూర్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పరిధిలో వినియోగదారులకు సిలిండర్ల సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోందని, బుకింగ్ చేసుకున్నా రోజుల తరబడి సిలిండర్లు అందడం లేదని సీపీఐ నాయకులు ఆరోపించారు. గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు, ఆరోపణలు కూడా వినియోగదారుల



నుంచి వస్తున్నాయని పేర్కొంటూ సంబంధిత ఉన్నతాధికారులు, భారత్ గ్యాస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్యాస్ బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు నిర్ణీత సమయంలో సిలిండర్లు అందకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. సరఫరాలో జాప్యానికి గల కారణాలను అధికారులు పరిశీలించడంతో పాటు, వినియోగదారులకు చేరాల్సిన సిలిండర్లు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. గ్యాస్ డెలివరీ వ్యవస్థను పూర్తిస్థాయిలో పర్యవేక్షి ంచి, బుకింగ్ చేసిన ప్రతి వినియోగదారుడికి సకాలంలో సిలిండర్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణలో అక్రమాలు, నిరక్ష ్యంల్ల జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని సీపీఐ నాయకులు కోరారు.

**సకాలంలో గ్యాస్ అందక ఇబ్బందులు పడుతున్నాం: వెంకటరమణ, గౌతమ్ పూర్**

రుద్రంపూర్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పరిధిలో గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకున్న కానీ సకాలంలో గ్యాస్ డెలివరీ చేయకుండా ఆలస్యం చేయడం కారణంగా కార్మిక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయి. విధులకు వెళ్లే సమయంలో గ్యాస్ లేని కారణంగా తమ కుటుంబాలు వంట చేసుకునేందుకు ఇబ్బందులకు పడుతున్నారని, వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సర్ఫరా చేసేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. సదరు డిస్ట్రిబ్యూటర్ నిరక్ష ్యంల్ల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

# ఘనంగా 9వ పోషణ మాసం కార్యక్రమం

## "మన అంగన్వాడీ - మన బాధ్యత"

## నినాదంతో అవగాహన కార్యక్రమాలు

**పాల్వంచ, సెప్టెంబర్ 15,ప్రభాత వార్త :**



"మన అంగన్వాడీ - మన బాధ్యత" అనే నినాదంతో 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు పాల్వంచ ఆధ్వర్యంలో వెంగళరావు సెక్టార్ పరిధిలోని గాంధీనగర్-2 అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 44వ డివిజన్ కార్పొరేటర్ విసంశెట్టి విశ్వేశ్వరరావు, ఆయన సతీమణి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒక గర్భిణీకి శ్రీమంతం నిర్వహించగా, ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన, నలుగురు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం, పోషక పదార్థాల ప్రాముఖ్యత, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. చిన్నారులకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు బలమైన పునాది వేయవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ నాగమణి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. "పోషకాహారమే ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది" అనే సందేశంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించుకోవాలి

**లక్షీ మ్రదేవిపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**




త్రివేణి పాఠశాలలో జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సాంకేతిక పురోగతిలో ఇంజనీర్ల పాత్ర కీలకమన్నారు. 2026 ఇంజనీర్స్ డే థీమ్ "ఇంజనీరింగ్ ఎక్సలెన్స్ ఫర్ ఏ సస్టైనబుల్ అండ్ టెక్నాలిజీకెల్లి సావరిన్ ఇండియా" స్ఫూర్తితో విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణమూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈఅండ్‌ఎం డైరెక్టర్ తిరుమలరావుతో పాటు వివిధ విభాగాలకు చెందిన జనరల్ మేనేజర్లు, సివిల్ విభాగం ఏజీఎం సతీష్, పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లను బ్రహ్మకుమారీ సోదరీమణులు ఘనంగా సత్కరించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని, ఏ విభాగంలో పనిచేసే ఇంజనీర్ అయినా సంస్థ అభివృద్ధిలో తనవంతు కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.



# అభివృద్ధి పట్టని కాంగ్రెస్ : సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు విమర్శ

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 15)**




దుమ్ముగూడెం మండలం లోని ఏజెన్సీ ప్రజల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు మంగళవారం ములకపాడులోని వైయస్ భవన్ లో యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన జరిగిన మండల కమిటీ సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ రోజు రోజుకి రహదారి మరణాలు పెరిగిపోతున్న ప్రభుత్వం కనీస స్పందన లేకుండా వ్యవహరిస్తుందని ఇసుక లారీలు వల్ల రోడ్లు పాడైపోయి ఆ పాడైపోయిన రోడ్లమీద అనేకమంది ప్రమాదాల్లో మరణించినా ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ఆరోపించారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయితే రోడ్డు నిర్మాణ పనులు ఎందుకు మొదలుపెట్టలేదని ఆయన ప్రశ్నించారు కాంగ్రెస్ వైఖరి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు ఇసక లారీ వల్ల ప్రాణాలు కోల్పోయిన మద్ది రామి రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అలాగే ఆ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేసియ చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు కొరసా చిలకమ్మ బొల్లి సత్యనారాయణ ఎండి బేగ్ గోవర్ధన్ సమ్మక్క కాక కృష్ణ సోయం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు

# పర్ణశాలలో గణేష్ విగ్రహాల నిమజ్జనంపై పరిశీలన

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 15)**



దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామ ప్రజల వినతి మేరకు జిల్లా కలెక్టర్ అంకిత్ స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఆదేశాల మేరకు మండలంలోని పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో గల పర్ణశాల గోదావరి నది తీరంలో వినాయక నిమజ్జనోత్సవానికి సంబంధించిన సాధ్యాసాధ్యలను మంగళవారం క్షేత్రస్థాయిలో స్థానిక సర్పంచ్ వాగే ఖాదర్ బాబు స్థానిక తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సీఐ వెంకటప్పయ్య, ఎంపీడీవో వివేక్ రామ్ ఇరిగేషన్ ఏఈ సూర్యం విద్యుత్ శాఖ ఎల్ఐ కృష్ణ పంచాయతి కార్యదర్శి సురేష్ కలిసి మంగళవారం గోదావరి నది తీర ప్రదేశాలను పరిశీలించారు ఈ సందర్భంగా ర్యాంప్ పాయింట్ నిమజ్జనం పాయింట్ గోదావరి లోతు విద్యుత్ సానిటేషన్ పార్కింగ్ రూట్ మ్యాప్ తో పాటుగా పలు అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చర్చించారు పూర్తి నివేదిక ఆధారంగా తుది నిర్ణయం తీసుకుంటామని పరిశీలన అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. గ్రామస్తులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే వెంకట్రావుకు వినతి**

పర్ణశాల వద్ద గోదావరి నదిలో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి తగిన ఏర్పాట్లను చేయాలంటూ పర్ణశాల గ్రామస్తులు పలు పర్యాయాలు స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం సమర్పించారు దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ నిమజ్జన ఏర్పాట్లపై సాధ్యసాద్యాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా ఉన్నతాధికారులకు మండల అధికారులను ఆయన ఆదేశించారు ఎంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో నిమజ్జనానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు

# ఎర్రగడ్డలో ఘనంగా సిద్ధి విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు

**రుద్రంపూర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**



రుద్రంపూర్ ఎర్రగడ్డలోని శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. తొలిరోజు పూజలకు ఎర్రగడ్డ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఎర్రగడ్డ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గిరిజన యువతికి సన్మానం

## అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 15)**



దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి యువతి సోడి నాగదుర్గ భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా ప్రభుత్వ ఉద్యోగం పొందింది దీంతోభద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆ యువతిని శాలువాతో సన్మానించి సన్మానించి అభినందించారుసాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన సోడి ధర్మయ్య శాంతమ్మ దంపతుల కుమార్తె నాగదుర్గ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి చూపుతూ విద్యలో ప్రతిభ కనబరిచింది భద్రాచలం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 10వ తరగతి వరకు శ్రీ చైతన్యలో ఇంటర్మీడియట్ వరంగల్‌లో బీటెక్ విద్యను పూర్తి చేసిందిగ్రాడ్యుయేషన్ అనంతరం వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో ఆమె తండ్రి సోడి ధర్మయ్య మృతి చెందారు అయినప్పటికీ తల్లి శాంతమ్మ అందించిన అండతో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా కష్టపడి చదువుతూ పోటీ పరీక్షలకు సిద్ధమైందిజిల్లా కోర్టు కార్యాలయం నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా ప్రభుత్వ ఉద్యోగం సాధించిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి ఎన్నో కష్టాలను అధిగమించి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నాగదుర్గ పట్టుదల కృషి అభినందనీయమని అన్నారు ఆమె విజయం గిరిజన యువతకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు

**ఆదివాసీల ఐక్య సంఘాల కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో..**

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నాగదుర్గను దుమ్ముగూడెం ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు ఘనంగా సన్మానించారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురికి ఆదర్శంగా ఉండాలని వారు ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో కొమరం దామోదర్ రావు సోయం కామరాజు కుంజ శ్రీనివాసరావు కోసం రవి తిరుపతిరావు బైరెడ్డి సీతారామారావుకుటుంబ సభ్యులు మారాయిగూడెం గ్రామస్తులు స్నేహితులు అభినందిస్తూ ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షి ంచారు



# పినపాక నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే పాయం కృషి అభినందనీయం

**రూ.186 కోట్ల హెచ్ ఎం నిధుల మంజూరుతో రహదారులు, వంతెనల అభివృద్ధికి బాటలు**

**పంచాయతీలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తిపై సర్పంచుల హర్షం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేస్తున్న కృషి అభినందనీయమని బూర్గంపహాడ్ మండల సర్పంచులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రహదారులు, వంతెనలు, బ్రిడ్జిల అభివృద్ధికి హెచ్ఎం నిధుల నుంచి సుమారు రూ.186 కోట్లు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో చాలాకాలంగా ఉన్న రహదారి సమస్యలకు ఈ నిధులు పరిష్కారం చూపనున్నాయని సర్పంచులు పేర్కొన్నారు. ప్రధాన రహదారులతో పాటు గ్రామాలను అనుసంధానించే రహదారులు, వంతెనల అభివృద్ధి జరిగితే ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, వ్యాపార రంగాలకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను



గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ స్థాయిలో నిరంతరం కృషి చేయడం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేక గుర్తింపు తెస్తోందని సర్పంచులు అన్నారు. నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకురావడంలో ఆయన చూపుతున్న చొరవ భవిష్యత్‌లో పినపాక అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ చట్టం–2018లోని సెక్షన్ 70(3) సవరణకు అసెంబ్లీ ఆమోదం లభించడం గ్రామ పంచాయతీలకు ఎంతో ప్రయోజనకరమని సర్పంచులు తెలిపారు. గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని నేరుగా పంచాయతీ ఖాతాల్లో జమ చేసుకుని, స్థానిక అవసరాలకు తీర్మానం ద్వారా వినియోగించుకునే అవకాశం కలగడం వల్ల గ్రామాల అభివృద్ధికి మరింత స్వేచ్ఛ లభిస్తుందని అన్నారు. పంచాయతీలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి పెరిగితే గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని సర్పంచులు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ పాలనను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్పంచుల అధ్యక్షులు, సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల సర్పంచులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి మరింత నిధులు తీసుకురావడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఇదే చొరవతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. రూ.186 కోట్ల హెచ్ ఎం నిధుల మంజూరుతో పాటు పంచాయతీలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా జరిగిన చట్ట సవరణకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సర్పంచులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బాదం వెంకటేశ్వర్ రెడ్డి, మందా నాగరాజు, బొర్రా సుభద్ర, తాటి వాణి, బానోత్ పద్మ, బొల్లి నిరోషా, బానోత్ నరసింహ, వర్స మంగమ్మ, శర్స నాగమణి, పూనెం సురేంద్ర, లక్ష్మి కొండమ్మ, పాల్గొన్నారు.

# గౌతమ్‌పూర్‌లో ఘనంగా సిద్ధి విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలు

రుద్రంపూర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



గౌతమ్‌పూర్ 8 ఇంక్లైన్ కాలనీలోని గణపతి మండపం వద్ద శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల తొలిరోజు ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తూ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. విఘ్నాలు తొలగించి సకల శుభాలు ప్రసాదించాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# మండలవ్యాప్తంగా కొలువుదీరిన గణనాథులు

**వాడవాడలా భక్తుల సందడి..**

**విద్యుత్ వెలుగులు, వెరైటీ డెకరేషన్లతో ప్రత్యేక ఆకర్షణ**

**18 గ్రామపంచాయతీల్లో 11 రోజుల పాటు పండుగ సందడి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బూర్గంపహాడ్ మండలవ్యాప్తంగా గణనాథులు కొలువుదీరారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాలు, ప్రధాన కూడళ్లు, కాలనీలు, వాడల్లో భక్తులు, యువత ఆధ్వర్యంలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వివిధ ఆకృతులు, పరిమాణాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మండపాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో పాటు వినూత్నమైన డెకరేషన్లు, రంగురంగుల లైటింగ్స్ ఏర్పాటు చేశారు. దీంతో రాత్రివేళల్లో ఆయా మండపాలు ప్రత్యేక శోభను సంతరించుకుంటున్నాయి. వినాయకుడి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో మండపాల వద్దకు చేరుకుంటున్నారు. చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పలుచోట్ల భక్తి గీతాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు 11 రోజుల పాటు కొనసాగనున్న నేపథ్యంలో వాడవాడలా పండుగ వాతావరణం నెలకొంది. వినాయక మండపాల వద్ద భక్తుల సందడితో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ పొందిన 50 మందికి సర్టిఫికెట్లు..

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పంపిణీ..**

మహాదేవపూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలోని రూప్సీ లక్ష్మీ బాయి మండల సమాఖ్య కార్యాలయంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన 50 మంది మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం గోవింద్ చౌర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనాబాను, అక్బర్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్, మాజీ ఎంపీపీ రాణీబాయి, ఏపీఎం, సీసీలు, వీవోలు, కుట్టు మిషన్ శిక్షణ పొందిన సభ్యులు పాల్గొన్నారు.

# బీహార్ వాసికి అన్నం అంత్యక్రియలు

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 15(ప్రభాత వార్త )

బీహార్ రాష్ట్రానికి చెందిన వాసికి అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్న శ్రీనివాసరావు మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం జీఆర్పీ పోలీస్ పరిధిలోని ఖమ్మం రైల్వే రెండవ ప్లాట్ఫారం మీద బీహార్ వలస కూలి బెంగళూరు నుండి స్వస్థలమైన బీహార్ రాష్ట్రానికి రైలులో ప్రయాణం చేస్తూ రైలు ఖమ్మం సమీపంలో మృతి చెందగా మృతదేహాన్ని సమీప బంధువు, ఖమ్మంలో మృతదేహాన్ని దించి రైల్వే పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా పోలీస్ వారు ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని ప్లాట్ఫారం నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించడం కొరకు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో స్టేషన్ వద్దకు చేరుకొని మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యుల సమక్షంలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించిభద్రపరిచారు. వెంట ఉన్న కుటుంబ సభ్యుడు బీహార్ లో ఉన్న తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా ఖమ్మం చేరుకొని మృతదేహాన్ని స్వస్థలం తీసుకెళ్లే ఆర్థిక స్తోమత లేక మృతదేహాన్ని ఇక్కడే అంత్యక్రియలు చేయమని పోలీసువారికి సమాచారం ఇవ్వగా రైల్వే పోలీస్ అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని రైల్వే పోలీసు వారు వైద్యశాల సిబ్బంది మృతుడి కుటుంబ సభ్యుల సమక్షంలో బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు




# గణపతి నవరాత్రి ఉత్సవాలలో జర్నలిస్టు మాధవరావు దంపతులు

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 15 (ప్రభాత వార్త )



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రావర్తి నగర్ 2 విద్యానగర్ కాలనీ నందు శ్రీ వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో రెండో సంవత్సరం వరసిద్ధి వినాయకుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సోమవారం మొదటి రోజు పూజా కార్యక్రమంలో జర్నలిస్ట్ ఏలినేటి మాధవరావు ఉమాదేవి దంపతులు పాల్గొని వినాయకుడిని ఇష్టమైన వివిధ రకాల పత్రితో అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారికి కుడుములు ఉండ్రాళ్ళు మోదకాలు వివిధ రకాల వంటలతో స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఏం సింహారెడ్డి, కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు , కోశాధికారి జవ్వాజి శ్రీనివాసరావు కమిటీ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మందరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ..విద్యానగర్ నందు రెండవ సంవత్సరం కార్యక్రమం విజయవంతంగా నడుస్తున్నది భక్తులంతా సహకరిస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. ఈ సంవత్సరం ప్రజలు తలపెట్టిన ఏ పనైనా విఘ్నాలు కలగకుండా విజయవంతంగా కొనసాగించాలని శ్రీ వరసిద్ధి వినాయకుని కోరుకుంటున్నాను అని అన్నారు. శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ ఆఫీస్, పీహెచ్ సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ సౌరబ్ శర్మ

మల్హర్ రావు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త కాటారం సబ్ కలెక్టర్ సౌరబ్ శర్మ మంగళవారం తాడిచర్ల మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు, ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కార స్థితి, హాజరు పట్టికను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్... ప్రజలకు అందించే సేవలలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అనంతరం పీహెచ్ సీ తాడిచర్లను సందర్శించి రికార్డులతో పాటు ఓపీ రిజిస్టర్లను, మందుల నిల్వలను తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

